



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 11-9-2025 పేజీలు : 21


## ఫోర్త్ టౌన్ పోలీసుల

# దాష్టీకం..?




➩ విచక్షణ కోల్పోయిన ఫోర్త్ టౌన్ పోలీసులు..!!




➩ మందుబాబులు పై లాఠీలతో దాడి

➩ ఒంటి నిండా రక్తాలతో బాధితులు

➩ బాధితుడు తలకి తీవ్ర గాయాలు

➩ గట్టిగా నిలదీసి అడిగితే కేసులు పెడతామని పోలీసుల బెదిరింపులు

➩ పోలీసుల తీరుపై బాధితుల ఆగ్రహం

➩ సెల్ ఫోన్ సీజ్ చేస్తూ వేలల్లో వసూళ్లు చేస్తున్న రైటర్లు..!

➩ చట్టాలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్న విశాఖ పోలీసులు

మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ విధి నిర్వహణలో ఎంత కచ్చితంగా ఉంటారో కిందిస్థాయి సిబ్బంది అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఉంటారు. పోలీస్

(తరువాయి 2వ పేజీలో)



## 112 ప్రధాన రహదారుల అభివృద్ధి

● ప్రతి వార్డులో ఒక ప్రధాన రహదారి విస్తరణ ● మరో 14 రహదారుల విస్తరణపై ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సులు ● విస్తరణకు సంబంధించి అధికారులతో కమిటీ ● ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిగ్నలింగ్ వ్యవస్థ అనుసంధానం ● నగరంలో మూడు చోట్ల ఎస్‌టీపీలు అభివృద్ధి ● వాటి ద్వారా శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలకు సరఫరా



మేజర్ న్యూస్,సిటీబ్యూరో

జీవీఎంసీ పరిధిలో 114 ప్రధాన రహదారుల విస్తంణకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. బుధవారం ఆయన తన ఛాంబంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నగరంలో ఉన్న

(తరువాయి 2వ పేజీలో)



●ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆలయాల నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధులు మళ్లింపు

●పద్మనాభం మండలం మద్ది గ్రామంలో ముత్యాలమ్మ గుడికి ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేసిన సర్పంచ్

●అనధికార నిధులకు కొమ్ము కాసిన అధికారులు

●మతపరమైన కట్టడాలకు నిధులు మంజూరు చేస్తున్నారని ఫిర్యాదు

●జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

2వ పేజీలో

## మద్ది పంచాయతీ నిధులు

# గోల్ మాల్..!

## తుపాకీ కాల్పుల

# కేసులో పురోగతి..

●కోర్టులో లొంగిపోయిన కీలక ముద్దాయి ..కానిస్టేబుల్

● గత కొన్ని రోజుల నుంచి తప్పించుకు తిరుగుతున్న నిందితుడు

● ఈ కేసులో తన ప్రమేయం లేదంటూ సిపికి వాట్సప్ ద్వారా వీడియో

● ఈ కేసులో ఇప్పటికే ఆరుగురు అరెస్ట్

● అందరిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని సిపి ఆదేశాలు

● విచారణలో దూకుడు పెంచిన వన్ టౌన్ సీఐ జీడీ బాబు



మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో

వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిలకపేట ఆర్చ్ వద్ద జరిగిన కాల్పుల ఘటనలో ఇప్పటికే పోలీసులు ఆరుగురును అరెస్టు చేయడం జరిగింది. అయితే ఈ కేసులో కీలక నిందితుడుగా ఉన్న కానిస్టేబుల్ నాయుడు పోలీసులకు దొరకకుండా తప్పించుకున్నాడు. పూర్తి ఏరియాలో బొగ్గు అక్రమ తరలింపు, ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో రెండు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణ తుపాకుల కాల్పులకు కారణమైంది. ఇందులో ఒక గ్రూపు మరో గ్రూపు సభ్యుడైన రాజేష్ పై తుపాకి గురిపెట్టి అతను చంపేందుకు కాల్పులు చేశారు. వెంటనే అతనిని తరలించి అత్యవసర చికిత్స చేయడంతో అతను ప్రాణాలతో బయటపడ్డాడు. వన్ టౌన్ సిఐ జీడి బాబు మాత్రం దీనిని హత్య కేసుగా నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ కేసుకు సంబంధించి విచారణ మరింత వేగవంతం చేసుకుంటే వెళ్లారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం ఆయన నిందితులను గుర్తించారు. ఈ కాల్పుల ఘటన వెనకాల ఉన్న విషయాన్ని తెలుసుకున్నారు. వెంటనే నిందితులందరిపై కేసులు నమోదు చేసి పరారీలో ఉన్న ఉన్న

(తరువాయి 2వ పేజీలో)

# ఫోర్త్ టౌన్ పోలీసుల దాష్టీకం..?


### మొదటిపేజీ తరువాయి

స్టేషన్ కు వచ్చేవారిపట్ల అమర్యాదగా ప్రవర్తించవద్దు,అవినీతి పనులు చేయవద్దు,విధి నిర్వహణలో కచ్చితంగా ఉండాలని సిపి చాలా సార్లు చెప్పడం జరిగింది.కానీ కిందస్థాయి సిబ్బంది మాత్రం ఆయన మాటలు భేఖాతర్ చేస్తూ వస్తున్నారు.తాము చేస్తున్న పనుల వల్ల పోలీస్ శాఖకు చెడ్డపేరు వస్తున్నప్పటికీ కూడా సిబ్బంది అవేమీ పట్టించుకోకుండా పోలీస్ స్టేషన్లలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ఏ చిన్న అవకాశం దొరికిన ప్రజలను ఆయా కేసులలో ఇరికించి చట్టాలను అతిక్రమించి వారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారు.తాజాగా ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు ఇద్దరు వ్యక్తులపై చట్టాన్ని అతిక్రమించి పాశవికంగా చేసిన దాడి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.పోలీసులు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని లాటీలు విరిగేలా ఆ ఇద్దరు వ్యక్తులపై దారుణంగా దాడి చేశారు. ఎందుకు ఇలా చేశారని నిలదీసి అడిగినందుకు స్టేషన్ లోపలికి తీసుకెళ్లి మరోసారి వారిపై దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో ఒకరికి కాళ్లు చేతులకు బాగా గాయాలయి రక్తాలు కారుతుండగా, మరొకరికి తల పగిలిపోయింది అలాగే లాటీల దెబ్బల వాతలు వీపు మీద స్పష్టంగా కనిపిస్తూ ఉన్నాయి.బాధితులు వెంటనే కేజీహెచ్ కెళ్ళి ఎంఎల్సి చేయమని అడగగా అలా చేయవద్దు అంటే పోలీసులు అడ్డుకోవడం జరిగింది.మీకు దిక్కున చోట చెప్పుకోండి, ఎవరు మమ్మల్ని ఏమి చేయలేరు, ఇంకా ఎక్కువ మాట్లాడితే మీ మీద కేసులు పెట్టి జైల్లో పడేస్తాం అంటూ బెదిరించారు.అక్కడ పోలీసులే కాదు ఎస్ఐ సైతం కూడా వారిద్దరిపై విచక్షణ రహితంగా దాడి చేశారు.

**అసలు ఏం జరిగిందంటే ?..**

ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవించి ఆ దగ్గరలో ఉన్న ఆటోలో కూర్చోవడం జరిగింది. ఆ సమయంలో అటువైపు వెళుతున్న ఫోర్త్ టౌన్ పోలీసులు వీరిని గుర్తించారు.ఇలా బహిరంగంగా మద్యం తాగడం సరైనది కాదంటూ మందలించారు.

వెంటనే ఆ ఇద్దరిలో ఒక వ్యక్తి నుంచి సెల్ ఫోన్ తీసుకున్నారు.ఆ కాసేపటికి ఆ ఫోన్ అతనికి తిరిగి ఇచ్చేసారు.మరో వ్యక్తి వద్ద ఫోన్ తీసుకొని స్టేషన్ కు తీసుకువెళ్లిపోయారు. తెల్లవారు వస్తే ఫోన్ తిరిగి ఇస్తామని చెప్పారు.పాము బహిరంగంగా మద్యం సేవించడం తప్పేనని ఆ ఇద్దరూ అంగీకరించడం జరిగింది.దయతలచి తమ ఫోను తిరిగిస్తే తాము ఇంటికి తిరిగి వెళ్ళిపోదామని ప్రాధాయపడ్డారు.అయినప్పటికీ పోలీసులు పరుషంగా మాట్లాడుతూ వారిని నానా మాటలు అన్నారు.పోలీసులు బూతులు తిట్టేసరికి





వారిద్దరికీ కూడా కోపం వచ్చింది.ఆ కోపంలో ఆ ఇద్దరిలో ఒక వ్యక్తి ఒక రాయి తీసి స్టేషన్ బయట కిందన రోడ్డుకు గట్టిగా కొట్టాడు.అప్పుడే బయటకు వచ్చిన ఓ అధికారి అది చూసి నా మీద రాయి విసురుతావా అంటూ బూతులు అందుకున్నాడు. తనకు ఫోను తిరిగి ఇవ్వలేదని కోపంతో రాయితీసి నేలకేసి కొట్టడం జరిగిందని అంతేకానీ తమరి మీద తాను రాయి విసర లేదని ఆ వ్యక్తి చెప్పాడు. అప్పటికే బయటకు వచ్చిన కొందరు కానిస్టేబుళ్లు విషయం ఏంటో పూర్తిగా తెలుసుకోకుండా,ఆ ఇద్దరు వ్యక్తులపై విచక్షణ రహితంగా దాడి చేశారు. లాటీలు విరిగిపోయేలాగా కొట్టారు. ఆ ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.వారి ఒంటినిండా రక్తం పారడం ప్రారంభించింది. ఆ ఇద్దరు బాధితులు పోలీసుల చేసిన దౌర్జన్యానికి కోపంగా నాలుగు మాటలు అన్నారు.దీంతో పోలీసులు వారిద్దరిని మళ్లీ స్టేషన్ లోకి తీసుకెళ్లి కాళ్ళ మీద, చేతుల మీద లాఠీలతో గట్టిగా కొట్టారు.కాసేపు వారిద్దరిని స్టేషన్ లో ఉంచి తర్వాత బయటకు పంపించేశారు.వారు గాయాలతో కేజీహెచ్ కు వెళ్లగా అక్కడ వైద్యులు ఎమ్మెల్సీ రాకుండా పోలీసులు అడ్డుకోవడం జరిగింది.ఫోర్త్ టౌన్ పోలీసులు తో పాటు రీతూ సాహు కేసులో ఆరోపణలు ఉన్న ఎస్ఐ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ఆ ఇద్దరు వ్యక్తులపై విచక్షణారహితంగా దాడి చేయడం పట్ల పలు ప్రజా సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మద్యం సేవించిన వారిపై పోలీసులు ఎటువంటి దాడి చేయకూడదు అని చట్టం చెబుతున్నప్పటికీ పోలీసులు దాన్ని అతిక్రమించి చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవడం పట్ల మండిపడుతున్నారు. ఈ విషయంలో అతిగా ప్రవర్తించిన పోలీసులపై సిపి తగు చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేస్తున్నారు.

# మద్ది పంచాయతీ నిధులు గోల్ మాల్..!

పద్మనాభం, సెప్టెంబర్ 09,మేజర్ న్యూస్: పద్మనాభం లో ప్రభుత్వ ఉద్యోగాల అవినీతి అంతు లేకుండా పోయింది. నిబంధనలు గాలికి వదిలేసి అవినీతి అలవాటు పడి చివరకి సర్కార్ సొమ్ము సైతం మింగేస్తున్నరు రాజకీయ నేతల పలుకుబడి ఉంటే చాలు వారికి దాసోహం అయిపోతున్నారు.తాజాగా పద్మనాభం మండలం మద్ది పంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా మతపరమైన కట్టడాలకు నిధులు మంజూరు చేసిన బాగోతం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన బుగత ప్రకాష్ అనే వ్యక్తి సోమవారం కలెక్టర్ ఆఫీసు పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేయడంతో అధికారుల అవినీతి బయట పడింది. మద్ది పంచాయతీలో సర్పంచ్ బుగత సన్యాసమ్మ నిబంధనలకు విరుద్ధంగా మతపరమైన కట్టడాల నిర్మాణం కోసం 15వ ఆర్థిక సంఘం నిధులనుండి ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి సంబంధించి ప్రహరీ గోడ నిర్మాణానికి, పెయింటింగ్ వర్క్ కోసం బక్క మోహన్ అనే వ్యక్తి కి 1,62,325 రూపాయలు, బుగత సత్యనారాయణ అనే వ్యక్తి కి 98,643 రూపాయలు, 24,802 రూపాయల గ్రాంట్ ను వినియోగించారని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ చట్టంను బేకాతరు చేస్తూ, నిబంధనలను పాటించకుండా అస్తవ్యస్తంగా పంచాయతీ నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం అనుసరించి పంచాయతీలో మతపరమైన కట్టడాలకు పంచాయతీ గ్రాంట్ వినియోగించరాదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలు ను బేఖాతర్ చేశారు. ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా చివరకు కమీషన్లు ఇవ్వడం తో నిధులు మంజూరు చేసేశారు.పంచాయతీ అభివృద్ధికి వినియోగించవలసిన నిధులను ఇలా నిబంధనలకు విరుద్ధంగా మతపరమైన కట్టడాలకు సర్పంచ్ బుగత సన్యాసమ్మ నిధులను అన్యాయంగా కేటాయించినట్లు ప్రకాష్ తెలిపారు. 15 వ ఆర్థిక సంఘం నిధులను ఇలా నిబంధనలకు విరుద్ధంగా మతపరమైన కట్టడాలకు వినియోగించరాదని అధికారులకు తెలిసినప్పటికీ, నిధులను మంజూరు చేయడం పట్ల అధికారుల ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తున్నట్లు ప్రకాష్ తెలిపారు. పంచాయతీలో ఇటువంటి దారుణమైన తప్పులు జరుగుతుండటం చూసి గతంలో డిపిఓ కి కూడా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులను తప్పు త్రోవలో వినియోగించడంలో పంచాయతీ సర్పంచ్ బుగత సన్యాసమ్మ, పంచాయతీ అధికారులు మాత్రమే కాకుండా పైనున్న సంబంధిత అధికారులు కూడా వీరికి భుజం కాస్తున్నట్లు ఫిర్యాదు చేశానని తెలిపారు. అంతేకాకుండా గతంలో కూడా పంచాయతీకి సంబంధించిన చాలా నిధులను అక్రమంగా కాజేసినట్లు ఆధారాలు ఉన్నాయని, వాటిని కూడా రాబోయే రోజులలో జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి, వాటికి సంబంధించిన బిల్లులను కూడా నిలిపివేయాలని కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయబోతున్నట్లు స్థానికంగా ఉన్న ప్రకాష్ అనే వ్యక్తి ఈ అవినీతి బాగోతం వెలుగులోకి తెచ్చారు.

# 112 ప్రధాన రహదారుల అభివృద్ధి

### మొదటిపేజీ తరువాయి

ఒక్కో వార్డులో ప్రధాన రహదారితో పాటు ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకు రోడ్లను విస్తరించనున్నట్లు చెప్పారు. ఈ విస్తరణకు అవసరమైన భూ సమీకరణ అంశాన్ని పరిశీలించేందుకు జోనల్ కమిషనర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, వీఆర్వోతో కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జీవీఎంసీ పరిధిలో సీసీ, బీటీ రోడ్ల అభివృద్ధికి రూ.250 కోట్లు కేటాయించా మన్నారు. ఇందులో కొన్ని 25 శాతం పనులు పూరయ్యాయని, మరికొన్ని టెండర్ దశలో ఉన్నాయన్నారు.

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి**

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఇందుకోసం ఆటోమేటివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టంను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వివరించారు. ప్రధానంగా 14 ప్రధాన జంక్షన్లలో ఫ్రీ లెఫ్ట్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే సిగ్నలింగ్ వ్యవస్థను అనుసంధానం చేసే విషయంపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఒక జంక్షన్ నుంచి మరో జంక్షన్‌కు వెళ్లే లోగా అక్కడ కూడా గ్రీన్ సిగ్నల్ పడిలా చేయడం ద్వారా కొత్త వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇది గిరి ప్రదక్షిణ రోజున పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామన్నారు. నగరంలో మొత్తం 115 ట్రాఫిక్ జంక్షన్లు ఉండగా.. మొదటి దశలో 50 జంక్షన్లలో ఈ విధాన్ని అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పోలీసుల సహకారంతో జీవీఎంసీ ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్లు చెప్పారు.

**3 ఎస్‌టీపీలు అభివృద్ధి**

నగరంలో డ్రెయిన్ల అనుసంధానంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. జీవీఎంసీ పరిధిలో 41 పెద్ద డ్రెయిన్లు 41 ఉన్నాయన్నారు.అందులో 23 ఓపెన్ కాగా.. 18 క్లోజ్డ్ డ్రయిన్లు ఉన్నాయన్నారు. వీటి ద్వారా నీరు సముద్రంలో కలుస్తోందని తెలిపారు. అయితే అప్పూఘర్ నుంచి భీమిలి వరకు 13 డ్రెయిన్లను కవర్ చేస్తూ అప్పూఘర్, సాగర్‌నగర్, భీమిలీలలో 3 సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్(ఎస్‌టీపీ)లను నిర్మించాలని నిర్ణయించినట్లు చెప్పారు. వీటిని రెండేళ్లలో పూర్తి చేయి ఈ డ్రయిన్ల ద్వారా వచ్చే నీటిని ఎస్‌టీపీలలో శుద్ధి చేసి, నరవకు తరలించి అక్కడి నుంచి పరిశ్రమలకు సరఫరా చేస్తామన్నారు.

**పార్కుల అభివృద్ధిపై దృష్టి**

నగర పరిధిలో వేసిన లేఅవుట్లలో 1480 ఓపన్ స్పేస్‌లను జీవీఎంసీ గుర్తించినట్లు తెలిపారు. అందులో 385 స్థలాలను ఇప్పటికే పార్కులుగా అభివృద్ధి చేశామన్నారు. మిగిలిన వాటికి ఫెన్సింగ్ వేసి సంరక్షించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆక్రమణల్లో ఉన్న వాటిని జీవీఎంసీ ఆధీనంలోకి తీసుకోడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొన్నింటికి డాక్యుమెంట్లు లేకపోవడంతో వాటిని తయారు చే యిస్తామన్నారు. ఈ స్థలాలను పార్కులుగా అభివృద్ధి చేసేందుకు వీటిని హార్టీకల్చర్, టౌన్‌ప్లానింగ్‌లకు బాధ్యత అప్పగిస్తున్నట్లు తెలిపారు.

**సర్వేకు జాప్యం లేకుండా..**

జీవీఎంసీ పరిధిలో సర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు నూతన విధానం అమలులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఈ నెల 30వ తేదీ నాటికి ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఎవరైనా సర్వే చేయించుకోవాలనుకునే వారు ఇకపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, నిర్ణీత రుసుము కూడా ఆన్‌లైన్‌లోనే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆ సర్వే ప్రక్రియను కూడా నిర్దిష్ట సమయంలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కొత్త భవన నిర్మాణాల జీవోను పక్కాగా అమలు చేస్తామని తేల్చి చెప్పారు. ఇకపై నిర్మాణాలు పూర్తయిన వాటిని ప్లాన్ ప్రకారం ఉన్నదీ లేనిదీ తప్పకుండా పరిశీలన జరుగుతుందని స్పష్టం చేశారు. ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు ఉంటే వాటికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయమన్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే వాటిని నిలిపివేస్తామని, పెనాల్టీలు విధిస్తామని హెచ్చరించారు. నగరంలో ఫుట్‌స్టాల్స్ నుంచి స్టార్ హోటల్స్ మొత్తం 191లలో గత నెల 31వ తేదీ వరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. వీటిలో 170 రెస్టారెంట్లు, ఫుడ్‌కోర్టులలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత పాటించకపోవడంతో వారికి రూ.2,71,900 పెనాల్టీ విధించినట్లు చెప్పారు.

# తుపాకీ కాల్పుల కేసులో పురోగతి..

### మొదటిపేజీ తరువాయి

ఒక్కొక్కరిని పట్టుకున్న అరెస్టు చేయడం జరిగింది.ఈ కేసులో ఇప్పటివరకు ఆరుగురిని అరెస్టు చేశారు.మరో కీలక నిందితుడిగా భావిస్తున్న కానిస్టేబుల్ నాయుడు మాత్రం పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు.పోలీసులు బృందాలుగా ఏర్పడి అతనిని పట్టుకునేందుకు పూర్తిస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారు.ఇటీవల కానిస్టేబుల్ నాయుడు సిపి వాట్సప్ కు ఒక వీడియో పంపించాడు.ఆ వీడియోలో తనకు ఈ కాల్పుల ఘటనకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేశాడు.కాల్పులు జరిపిన ప్రధాన నిందితులతో తాను రెండు నెలల నుంచి కాంటాక్ట్ లో లేనని చెప్పాడు.అతని వ్యవహారశాలి నచ్చక తనను దూరం పెట్టినట్లు వెల్లడించాడు.ఈ కేసులో తనను అనవసరంగా ఇరికించారని ఆవేదన వ్యక్తం చేశాడు. మరోసారి పోలీసులు పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేస్తే తన నిజాయితీ బయటపడుతుందని తెలియజేసాడు.

అయితే 10 నెలల క్రితమే స్పెషల్ బ్రాంచ్ పోలీసులు కానిస్టేబుల్ నాయుడు మీద సిపికి ఒక నివేదిక అందజేశారు.పోర్ట్ ఏరియాలో అక్రమ లావాదేవీలు కొనసాగిస్తూ భారీ ఎత్తున ఆస్తులు కూడగట్టాడని ఆ నివేదికలో వెల్లడించారు.

అయితే ఇదిలా ఉండగా పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న కీలక నిందితుడు కానిస్టేబుల్ నాయుడు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించి విఫలమైనట్లు తెలుస్తుంది.ఇక పోలీసుల నుంచి తప్పించుకోలేమని తెలిసి నేరుగా కోర్టులో హార్బర్ కానిస్టేబుల్ నాయుడు లొంగిపోయినట్లు తెలుస్తుంది.ఏ-3గా ఉన్న కానిస్టేబుల్ నాయుడును ఎట్టకేలకు వన్ టౌన్ పోలీసులు రిమాండ్కు తరలించడం జరిగింది.నేడో రేపో విచారణ నిమిత్తం కానిస్టేబుల్ నాయుడును కస్టడీకి తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే వన్ టౌన్ సీఐ జీడి బాబు పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తుంది. ఈ కేసులో కానిస్టేబుల్ తో సైతం అందరిపై కూడా రౌడీ సీటు తీయాలని సిపి ఆదేశించడం జరిగింది. కానిస్టేబుల్ నాయుడు ఆస్తులు కూడా సీజ్ చేసినట్లు సమాచారం.




## దేవీ నవరాత్రుల నిర్వహణకు ఏర్పాట్లు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** గవరపాలెంలో సతకం పట్టు కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం లో బుధవారం దుర్గ దేవి శరన్నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు బోగపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో ఆలయం వద్ద పందిరాట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ రాట పూజలో పాల్గొన్న దంపతులు. పి వెంకట అప్పారావు, కోరుబిల్లిగంగాధర్ దంపతులు.ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత ఏడాదివులే ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా దేవీ నవరాత్రులు అత్యంత ఘనంగా నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ డైరెక్టర్లు, శ్రీ గౌరీ పరమేశ్వరి కమిటీ సభ్యులు, ప్రజా టెంట్ హౌస్, శ్రీ మరిడిమాంబ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సమావేశంలో ప్రగడ



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** సూపర్ సిక్స్-సూపర్ హిట్ “ నినాదాలతో కేక పుట్టిస్తున్న రాయలసీమ గడ్డలి పై జరుగుతున్న సభలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్తో కలిసి పాల్గొన్న రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాయుకులు ప్రగడ తులసిరావు.

# చెత్త నుంచి విద్యుత్ తయారయ్యే కేంద్రానికి చెత్త తరలింపు

**రావికమతం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో పేరుకుపోయిన చెత్తను కాపులఉప్పాడ లో ఉన్న విద్యుత్ కేంద్రానికి బుధవారం తరలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్, ఎండిఓ సీతారామస్వామి ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఆవాసాల మధ్య చెత్తను పోగులుగా పోయడం వలన పలు అంటురోగాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు పంచాయతీ అధికారులపై గత కొంతకాలంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ స్థలం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో హై స్కూల్ కి ఎదురుగా ఉన్న తాసిల్దార్ కార్యాలయం పక్కన ప్రభుత్వ భూమిలో చెత్తను పోస్తున్నామని పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ వివరణ ఇచ్చినప్పటికీ గ్రామస్తుల నుంచి నిరసన తప్పలేదు. ఈ నేపథ్యంలో చెత్త నుంచి విద్యుత్ తయారు అయ్యే సమీప కేంద్రాలకు పంచాయతీలో ఉన్న చెత్తను తరలించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఒక లోడు



చెత్తను కాపులుప్పాడ తరలించారు . బంకు వద్ద డ్రైనేజీలు పిచ్చి మొక్కలతో ముసుకపోవడం వలన వర్షపునీరు రోడ్డుపై కి చేరి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్న అన్న సమాచారం తెలుసుకొని ఎండిఓ సీతారామస్వామి జెసిబి సహాయంతో డ్రైనేజీని శుభ్రం చేశారు.

## మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్:** నేపాల్‌లో అల్లర్ల కారణంగా అక్కడ చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి వెనక్కి తీసుకురావడమే ఏకైక అజెండాగా పనిచేస్తున్న మంత్రి నారా లోకేష్‌ను ప్రశంసిస్తూ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు “ఎక్స్” వేదికగా ట్వీట్ చేశారు. ఆర్టీజీఎస్ కేంద్రంలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అధికారులు సమన్వయంతో వ్యవహరించి అవసరమైన చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. నేపాల్‌లో చిక్కుకున్న వారు ధైర్యంగా ఉండాలని, మీకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా ఉంటుందని గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నేపాల్‌లో చిక్కుకుపోయిన ఆంధ్రులు ఏదైనా అత్యవసర సహాయం లేదా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అధైర్యపడకండి. మీకు ఏపీ ప్రభుత్వం అండగా ఉందన్నారు . రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మానిటరింగ్ చేస్తున్నారని, ఆందోళన చెందవద్దని, అండగా ఉంటామన్నారు. నేపాల్‌లోని ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ చిక్కుకుపోయిన తెలుగువారు తగిన సహాయం కోసం ఢిల్లీ లోని ఏపీ భవన్ o91 9818395787, 08632381000 నంబర్లను సంప్రదించాలని స్పీకర్ సూచించారు.

## నేడు పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రారంభం



**కశింకోట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలో తాళ్లపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రామకృష్ణ గురువారం ప్రారంభించనున్నారు. తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో నూతనంగా 50 లక్షలతో బ్యాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్, శ్రీ నూకాంబిక అమ్మవారి గుడి ఆవరణలో సీసీ రోడ్డు ప్లాట్ ఫామ్, తాళ్లపాలెం రామాలయం ఆవరణలో సిసి రోడ్డు ప్లాట్ ఫామ్,తాళ్లపాలెం సంత మార్కెట్ లో నాబార్డ్ నిధులతో కూరగాయలు వ్యాపారులకు నిర్మించిన షెడ్లు, తాళ్లపాలెం పంచాయతీ బంగారయ్యపేట గ్రామంలో శివాలయం సిసి రోడ్డు ప్లాట్ ఫామ్, గ్రామంలో పలు సీసీ రోడ్ల ప్రారంభించడం జరుగుతుందని కూటమి నాయకులు బుధవారం తెలిపారు.

# అచ్చన్న చెరువులో అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

**: జడ్పీటీసీ నర్మాల కుమార్**





**అచ్చుతాపురం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** అచ్చన్న చెరువు (సర్వే నంబర్ 147)లో అక్రమ మట్టి త్రవ్వకం జరుగుతున్నట్లు, దీనికి నీటిపారుదల శాఖ కొన్ని అధికారులు ఎటువంటి భూములేని అధికార పార్టీ కార్యకర్తకు అనుమతిపత్రాలు జారీ చేసి సహకరిస్తున్నారని జడ్పీటీసీ నర్మాల కుమార్ గురువారం జడ్పీ స్థాయి సంఘ సమావేశంలో ఆరోపించారు. అక్రమ మైనింగ్ గురించి ఆయన వివరించారు, భూమి హక్కు లేని వ్యక్తుల పేర్లను ఉపయోగించి మట్టి అక్రమంగా తవ్వబడుతోందని. ఈ వ్యవహారంలో పాల్గొన్న అధికారులును వెంటనే చర్యలు తీసుకోవాలని, అలాగే రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్ కారణంగా స్థానిక యువత భయపడకూడదని, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా ఈ కార్యకలాపాల వల్ల పర్యావరణం, నీటి వనరులు తీవ్రంగా నష్టపోతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. నర్మాల కుమార్ తెలిపారు, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు సమర్పించనున్నారు. అవసరమైతే, అక్రమంగా చెరువు మట్టిని తవ్వకొని తీసుకెళ్తున్న లారీలను గ్రామ యువకులు అడ్డుకున్నారని వారిని అధికార పార్టీ నాయకులు వారింటికి పిలిపించి వారు యువకులను ఉద్యోగాలు కంప్లైంట్ క్లీన్ చేస్తామని భయ ప్రాంతాలకు గురి చేశారు వారికి ఎటువంటి ఇబ్బందులు కలిగిన సమస్య పోరాటాలుగా మారి సమస్యపై విస్తృత స్థాయి నిరసనలు జరగవచ్చని ఆయన ఓ జడ్పిటిసి నర్మల్ కుమార్ హెచ్చరించారు.

## ఆగి ఉన్న బస్సును ద్విచక్ర వాహనంతో ఢీకొని వృద్ధుడు మృతి



**రావికమతం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ద్విచక్ర వాహనంతో ఢీ కొట్టిన వృద్ధుడు మరణించారు. బుధవారం మండలంలో గొంప గ్రామం వద్ద జరిగిన ఈ ప్రమాదంలో బుచ్చయ్యపేట మండలం పెద్ద మదిన గ్రామానికి చెందిన కంచర్ల రామారావు 70 మృతి చెందారు. మండలంలో గుడిప్ప గ్రామంలో తన సొంత భూమిలో పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వెళుతూ గొంప మెట్ట వద్ద ఆగి ఉన్న బస్సును ఢీకొట్టారు. పెద్ద శబ్దం వినబడడంతో బస్సు డ్రైవర్ కిందకి దిగి చూడగా వాహనంతో సహా బస్సు వెనుక భాగంలో ఉన్నారని డ్రైవర్ తెలిపారు. బయటకు తీసి బస్సులో రావికమతం పిహెచ్సికి తీసుకొచ్చారు. ఈ సమయంలో పూర్తి స్పృహ లో ఉన్నారని డ్రైవర్ తెలిపారు ఆసుపత్రిలో నర్స్ మాత్రమే ఉన్నారు. మెరుగైన వైద్యం కోసం డ్రైవర్ చొరవ తీసుకొని స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి బస్సుపైనే తీసుకొచ్చారు . అయితే అప్పటికే మృతి చెందారని వైద్యుడు తెలిపారు. రావికమతం ఎస్ఐ కేసు నమోదు చేసి మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలిస్తున్నారు.




## అలుగోలులో సెపక్ తక్రా క్రీడా పోటీలకు జిల్లాస్థాయి ఎంపికలు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాలలో బుధవారం సెపక్ తక్రా క్రీడకు జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహించారు. అండర్ 14, అండర్ 17, అండర్ 19 బాల, బాలికల విభాగంలో క్రీడాకారులు ఎంపిక నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె కస్తూరి, వ్యాయామ ఉపాధ్యాయులు జి ధర్మారావు, బి మహేష్, ఎస్ సూర్యారావు, యుఎస్ ఆనందరావు పాల్గొన్నారు.

## పిరిడి పిహెచ్‌సిని సందర్శించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం, పిరిడి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆసుపత్రిని బుధవారం గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లతో మాట్లాడి ఆసుపత్రిలో సదుపాయాలు, చికిత్సా విధానాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ఇంచార్జ్ డాక్టరు వంశీతో మాట్లాడి, ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా తనకు తెలియజేయమని చెప్పడం జరిగింది. అనంతరం వైద్యులు వంశీ మాట్లాడుతూ, సుమారు 93 మంది సిబ్బంది ఉన్న ఈ ఆసుపత్రికి ఒక మీటింగ్ హాల్ అవసరమని, అందులో ప్రతి వారం మరియు ప్రతి నెల జరిగే మీటింగులు.. సిబ్బంది ట్రైనింగ్ కొరకు కూడా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అలానే, ప్రతీ నెల 9వ తేదీన గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, అందుకు కూడా ఆ మీటింగు హాలు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు. గౌరవ ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన ఈ విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి, వీలైనంత త్వరగా మీటింగ్ హాలు నిర్మాణం చేపట్టేలా చూస్తానని తెలిపారు.

### అంటువ్యాధులు ప్రబలకుండా

## ముందస్తు జాగ్రత్తలు

### - నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 10: మేజర్ న్యూస్ :** నగరంలో అంటువ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. గత కొన్ని రోజులుగా కురిపిస్తున్న వర్షాల వల్ల అక్కడక్కడ నీరు నిల్వ ఉంటుందని, దీనివల్ల దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులు ప్రబలడానికి కారణంగా ఉంటుందన్నారు. దీంతో యాంటీ లార్వా ఆపరేషన్లను ముమ్మరం చేయాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. జ్వర పీడిత ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు . అన్ని వీధులలో మిలాథీన్ పిచికారి నుంచి చేపడుతున్నామని, అయితే ప్రజలు కూడా మరింత అప్రమత్తంగా ఉండి దోమలు వృద్ధి చెందకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం నాడు డ్రైడే ను విధిగా పాటించాలని చెప్పారు.

# పైడితల్లి అమ్మవారి జాతర నాటికి కాలువల పరిశుభ్రత పూర్తి

### నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 10: మేజర్ న్యూస్ :** పైడితల్లి అమ్మవారి జాతర నాటికి నగరంలోని అన్ని ప్రధాన , చిన్న కాలువల పరిశుభ్రతను పూర్తిస్థాయిలో చేపడతామని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఈ మేరకు పరిశుభ్రత పనులను పూర్తి చేయాలని ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో ప్రత్యేక పారిశుద్ధ్య బృందాలు కాలువల్లో చెత్త ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. కాలువల్లో మురుగు నీరు నిల్వ, చెత్తాచెదారం తొలగింపు ప్రక్రియను ముమ్మరం చేశారు. కాలువల పరిశుభ్రత కార్యక్రమాలను ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నాటికి నగరపాలక సంస్థకు సంబంధించి అవసరమైన అన్ని పనులను పూర్తి చేసేందుకు సిబ్బందికి నిర్దేశించామన్నారు. ఇందులో భాగంగా నగరమంతా సంపూర్ణ పారిశుద్ధ్యం వెల్లివిరిసే విధంగా జాగ్రత్త వహించాలని ఆదేశించామన్నారు. పైడితల్లమ్మ జాతర రెండు రోజులు 900 మంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను వినియోగిస్తామని చెప్పారు.

# సమర్థవంతమైన బాధ్యతలోనే ఆనందం: కర్రోతు



**భోగాపురం, సెప్టెంబర్ 10: మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాలో నిర్వహించే ముఖ్యమంత్రి సభకు ప్రజానీకాన్ని క్షేమంగా తీసుకొచ్చేలా చేసిన ప్రయత్నాలన్నీ సఫలమయ్యాయి. కార్యక్రమ పరిశీలకుని పాత్ర బాధ్యతగా చేయడంలోనే ఆనందం ఉందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. కార్యక్రమ జన సమీకరణ పరిశీలకునిగా వెళ్లిన బంగార్రాజు నిరంతరం రాష్ట్ర మంత్రివర్యులు సవిత, ప్రభుత్వ చీఫ్ విప్ జీ.వి.ఆంజనేయులతో ఎప్పటికప్పుడు ప్రణాళికలు సిద్ధం చేస్తూ కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేపట్టి అక్కడి నాయకుల ప్రశంసలు సైతం అందుకున్నారు.

## సుందరాడ ఎరువుల దుకాణం విజిలెన్స్ దాడి



**తెర్లాం సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సుందరాడ గ్రామానికి చెందిన ఎరువుల దుకాణం పైన విజిలెన్స్ అధికారులు బుధవారం దాడి చేశారు. శ్రీ అయ్యప్ప ట్రేడర్స్ వారు 2025 ఏప్రిల్ నెలలో ఒక రైతుకు 50 బస్తాలు యూరియా అమ్మినట్టు ఈ పాస్ మిషన్లో నమోదు చేశారు. ఫెర్టిజర్ కంట్రోల్ చట్టం ప్రకారం ఒక రైతుకు అధిక బస్తాలు అమ్మినట్టు పిర్యాధుపైన విజిలెన్స్ అధికారులు దాడి ప్రాప్తికి బుధవారం ఎ.ఓ.బి. శ్రీనివాస రావు విజిలెన్స్ పోలీస్ తిరుపతి రావు వి.ఎ.ఎ. దేవుడులు దర్యాప్తు చేశారు.

## అగ్ని ప్రమాద బాధితులకు బట్టలు బియ్యం అందజేసిన ఎంపీపీ గేదెల



**లక్క వరపు, కోట సెప్టెంబర్ :** మండలం లోని మార్ల పల్లి గ్రామం లో శుక్రవారం వారం మధ్యాహ్నం ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూరిటీ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ కోట మండల ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు బాధిత కుటుంబాలకు 25 కేజీ ల బియ్యం బ్యాగ్ 4 జతల బట్టలు గ్రామ వైసీపీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అందజేశారు అలాగే విద్యా ర్థులకు పెన్నులు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత మరియు వైసీపీ నాయకులుతో పాటు మండలంలో ఉన్న పలువురు వైస్సార్సీపీ నాయకులు నియోజకవర్గ సోషల్ మీడియా మరియు ఎంపీటీసీ ఎడ్ల కిషోర్ కుమార్, మండల యువజన అధ్యక్షులు తూర్పటి అప్పలరాజు, రేగ ఎంపీటీసీ, బొడ్డు గణపతి, శ్రీను, పెద్దిరెడ్డి వెంకటేష్ పాల్గొన్నారు.

## గోతులతో నిండిన రోడ్డను పూడ్చిన పోలీసులు





**రామభద్రపురం, సెప్టెంబరు 10 (మేజర్ న్యూస్) :** మండలంలోని గోతులు, గుంతలతో నిండిన రహదారిని బొబ్బిలి రూరల్ సీఐ కే. నారాయణరావు ఆధ్వర్యంలో బుధవారం పూడ్చే పనులు పెద్ద ఎత్తున చేపట్టారు. రామభద్రపురం నుంచి రాజాంవెళ్లే రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడమే కాకుండా తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో పోలీసులు ఈ పని చేపట్టారు. స్థానిక కాంట్రాక్టర్ బి.శేఖర్ ఆర్థిక సహకారంతో ఈ గోతుల్లో మెటల్, సిమెంట్ వేసి పూడ్చారు. ఆర్అండ్ బి అధికారులు ఈ గోతులు పట్టించుకోకుండా ఉదాసీనంగా ఉండడంతో వారు చేయాల్సిన పనిని పోలీసులు చేయడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 10 మీటర్ల ఏర్పడిన గోతులను పూడ్చి రోలర్ తో చదును చేశారు. అలాగే కాంప్లెక్స్ వద్ద పెద్ద గొం బొబ్బిలి వెళ్లే రహదారిలో కూడా గోతులు ఏర్పడడంతో వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదు

**- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**- కొత్తమ్మతల్లి ఉత్సవాలు ఏర్పాట్లపై స్థానిక అధికారులతో సమీక్ష**

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** ఈ నెల 23, 24, 25 తేదీల్లో కోటబొమ్మాళిలో జరిగే కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు జరగనుండడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. బుధవారం ఆయన కొత్తవి తెల ఉత్సవాల ఏర్పాట్లను స్థానిక అధికారులతో పరిశీలించారు. రాష్ట్ర పండుగగా ఉత్సవాలను నిర్వహించనుండడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశముందని ఆయన అధికారులకు సూచించారు. ఈ క్రమంలో జాతర ఏర్పాట్లపై స్థానిక యంత్రాంగంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉచిత దర్శనం, క్యూలైన్ల ఏర్పాటు, భక్తుల రద్దీని నియంత్రించే బందోబస్తు, వాహనాల పార్కింగ్, రవాణా సౌకర్యాలు, తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రత్యేకించి జాతర రోజుల్లో పారిశుద్ధ్యం నిరంతరం నిర్వహించాలని అన్నారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో రావడం వలన తాత్కాలిక నీటి ట్యాంకులు, తాగునీటిని ఏర్పాటు చేయాలని, రోడ్లపై చెత్త పేరుకోకుండా మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే, పోలీస్ విభాగం



రద్దీ నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కొత్తమ్మ తల్లిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆర్డీవో కృష్ణమూర్తి ప్రత్యేకంగా ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు సూచనలు ఇచ్చారు. ఈవో రాధాకృష్ణ, తహశీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్‌కు జాతర సమయంలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆయన స్పష్టంచేశారు. జాతర ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో జాతర స్పెషల్ ఆఫీసర్ సుగుణాకర్, ఆర్ అండ్ బీ ఎస్ఈ పి.సత్యనారాయణ, జేఈ హరినాధరావు, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ గౌతమి, టిడిపి మండల అధ్యక్షుడు బోయిన రమేష్, ఆలయ ట్రస్టు అధ్యక్షుడు చిన్న గోవిందరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




## పాఠశాలల్లో మౌలిక వసతులకు నిధులు విడుదల



**ఆమదాలవలస, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయము నుంచి బుధవారం తెలిపారు. నియోజకవర్గంలో 24 పాఠశాలల్లో మౌలిక వసతులు, ప్రహరీ నిర్మాణాలకు 2.32 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినట్లు తెలియజేశారు. ఈ నిధులతో పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి, ఉత్తీర్ణత శాతం పెంపుదలకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలపై రణభేరి..



**జలుమూరు, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** చల్లవానిపేట జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్ నిర్మలాదేవి అధ్యక్షతన యుటిఎఫ్ తరుపున ఆర్థిక, విద్యారంగ సమస్యలపై "రణభేరి" అనే గోడ పత్రికను బుధవారం ఆవిష్కరించినట్లు తెలిపారు. రాష్ట్రములోని ఉద్యోగులు,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఆర్థిక, విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదా సీన వైఖరికి నిరసనగా యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శ్రీకాకుళం జిల్లాలో సెప్టెంబర్ 15 ఉదయం 9 గంటలకు పలాసలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలాస మరియు పరిసర మండలాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ కింద సూచించిన షెడ్యూల్ ప్రకారము ప్రోగ్రాం నిర్వహించబడినట్లు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్ మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజావు దమయంతి, జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠ రావు, మండల శాఖ గౌరవ అధ్యక్షులు జి రాము, యుటిఎఫ్ ప్రతినిధులు సూర వెంకట్రావు, మెండ వైకుంఠ రావు, ఏ బుచ్చిబాబు, ఎన్ పురుషోత్తం, కే రాజారావుతెలిపారు. అదేవిధంగా మండలములోనే చల్లవానిపేట ఉన్నత పాఠశాలను యుటిఎఫ్ క్యాంపెనింగ్ లో భాగముగా పాఠశాలను సందర్శించారు.

## బాబుది నిరంకుశ పాలన

## : మాజీ ఎమ్మెల్యే



**మెళియాపుట్టి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలోని మర్రిపాడు- కె. పంచాయితీలోని మురుకుంటిభద్ర గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధ వారం సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల తరగతి గదుల పైకప్పు పెచ్చులు ఊడిపడి, గదుల్లో నీరు నిలిచిపోయింది. దీంతో చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజలు ఆమెకు వివరించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ.... వైసిపి పాలనలో ఇలాంటి పాఠశాలలను'నాడు-నేడు' కార్యక్రమం కింద వెంటనే బాగు చేసేవారని గుర్తు చేశారు. నేడు చంద్రబాబు ప్రభుత్వం విద్య, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నిరంకుశ పాలన సాగిస్తోందని ఆమె విమర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమెతోపాటు వైసిపి నాయకులు ఉన్నారు.

## ప్రశాంతి నిలయంలో ఎమ్మెల్యే బగ్గు...

**నరసన్నపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పుట్టపర్తి సత్యసాయిబాబా మహా సమాధి దర్శనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్య



సాయి సంస్థల రాష్ట్ర ప్రతినిధి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి పథకంపై సూచనల కోసం

## నేడు డయల్ యువర్ ఆర్ ఎం కార్యక్రమం

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మహిళా ప్రయాణికుల కోసం ఆర్టీసీ అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు గాను సలహాలు, సూచనలు స్వీకరించాలని నిర్ణయించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్.అప్పలనారాయణ ఒక ప్రకటనలో వెల్లడించారు. 'డయల్ యువర్ ఆర్.ఎమ్' కార్యక్రమం పేరుతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సెప్టెంబర్ 11, గురువారం రోజున ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు.

శ్రీకాకుళం జిల్లా పరిధిలోని నాలుగు డిపోల నుంచి ప్రజలు నేరుగా తమ అభిప్రాయాలను ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమకు ఎదురవుతున్న సమస్యలు, పథకంలో చేయాల్సిన మార్పులపై విలువైన సలహాలను నేరుగా అధికారులకు తెలియజేయవచ్చని అప్పలనారాయణ కోరారు.

సూచనలు అందించడానికి 9959225603 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళా ప్రయాణికుల భాగస్వామ్యంతో 'స్త్రీశక్తి' పథకాన్ని మరింత పటిష్టం చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# లబ్దిదారులకు త్వరలో టిడ్కో ఇళ్ల పంపిణీ

**మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు**

**పలాస, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** లబ్దిదారులకు త్వరలోనే టిడ్కో ఇళ్ళను పంపిణీ చేయడం జరుగుతుందని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ప్రధానమంత్రి అవాస్ యోజనా (అర్బన్ హౌసింగ్) ఏపీ టిడ్కో ద్వారా 912 ఇల్లు మంజూరు చేసి నిర్మాణం పూర్తి కాబడి ఉన్నాయని, అవి 300 చ.అ. గలవి -336, 365 చ.అ. గలవి -480, 430 చ.అ. గలవి - 96, సదరు 912 ఇళ్లకు లబ్దిదారులను గుర్తించి అందులో 706 మంది లబ్దిదారులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని అన్నారు.మిగిలిన 206 మంది లబ్దిదారులకు సేల్ డీడ్ తయారు చేయడం పూర్తి అయిందని,ఈ విషయాలను పలాస నియోజకవర్గం శాసన సభ్యురాలు గౌతు శిరీష కు నివేదించి తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.వీరితో త్వరలో రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించడం జరుగుతుందని తెలిపారు.బ్యాంకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని,మిగిలిన 206 లబ్దిదారులకు మెప్మా సిబ్బంది ద్వారా బ్యాంకు రుణముల కొరకు ప్రక్రియను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు,కనుక




రిజిస్ట్రేషన్లు కానీ లబ్దిదారులు మున్సిపల్ కార్యాలయము వద్దకు వచ్చి మెప్మా సిబ్బందితో కలిసి బ్యాంకు రుణంలు మరియు మార్టు గేజులు చేయించు కోవాలని కమిషనర్ రామారావు కోరారు.

# బ్లూమ్‌బర్గ్ మేయర్స్ ఛాలెంజ్ 2025 లో జివిఎంసి

## జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం,సెప్టెంబర్ 10 మేజర్‌న్యూస్ :** మహా విశాఖ పట్నం నగర పాలక సంస్థ బ్లూమ్‌బర్గ్ మేయర్స్ చాలెంజ్ 2025 లో ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 50 ఫైనలిస్ట్ నగరాలలో ఒకటిగా నిలిచిందని, పట్టణ సమస్యలకు వినూత్నమైన పరిష్కారాలు కనుగొనడంలో అంతర్జాతీయ గుర్తింపుగా ఈ గౌరవం లభించిందని, ఈ కార్యక్రమంలో భాగంగా, జివిఎంసి వైజాగ్-ప్రజాముఖి అర్బన్ లివింగ్ ల్యాబ్ మోడల్‌ను పరీక్షిస్తూ, 19వార్డులో శివ గణేష్ నగర్‌లో వాతావరణ స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి ప్రజల ఆలోచనలు, సూచనలను ఆహ్వానించడం అయినదని బుధవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తన చాంబర్లో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ "99 దేశాల నుండి 600 కంటే ఎక్కువ నగరాల మధ్య, బ్లూమ్‌బర్గ్ మేయర్స్ చాలెంజ్ 2025 ఫైనలిస్ట్‌గా విశాఖ ఎంపిక కావడం విశాఖ నగరానికి గర్వకారణమన్నారు. ఇది ప్రజా-కేంద్రీకృత మరియు వినూత్నమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో జివిఎంసి కట్టుబాటును ప్రతిబింబిస్తుందన్నారు.వీ-పుల్ వేదిక ద్వారా ప్రజలు, సంస్థలు, సాంకేతిక నిపుణులు కలిసి కో - క్రియేషన్ పద్ధతిలో పరిష్కారాలు కనుగొనేందుకు ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. గతంలో 41వార్డులో నిర్వహించిన కో- క్రియేటివ్ వర్క్‌షాప్‌లు చిన్నవయినప్పటికీ ప్రభావవంతమైన పరిష్కారాలను అందించాయన్నారు. ఆ అనుభవంతో, ఇప్పుడు మేము ఈ ప్రోటోటైప్‌ను 19వార్డుకి విస్తరించి, ముఖ్యంగా వరదలు, తుఫానులు, ఉష్ణ తరంగాలతో అధికంగా ప్రభావితమయ్యే మత్స్యకార కుటుంబాల సమస్యలపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ప్రతి పౌరుడు ముందుకు వచ్చి తమ ఆలోచనలు, సూచనలను పంచుకోవాలని,.ప్రతి ఆలోచన విలువైనదేనని, సమిష్టి జ్ఞానం, చర్యల ద్వారా బలహీన వర్గాలను రక్షించి, మరింత బలమైన, సురక్షితమైన, స్థితిస్థాపకమైన విశాఖపట్నం నిర్మించవచ్చునని కమిషనర్ తెలిపారు . జివిఎంసి అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు లేదా ప్రచార పోస్టర్‌లో ఇచ్చిన క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు భాగస్వామ్యంతో ఆలోచనలను, సూచనలను పంచుకొని సహకరించాలన్నారు.సెప్టెంబర్ నెలలో 19 వార్డులో జివిఎంసి కో క్రియేటివ్ వర్క్‌షాప్‌లు నిర్వహించనుందని,.వాటిలో ప్రజలు, వార్డు సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, సాంకేతిక నిపుణులు కలిసి సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను రూపుదిద్దుతారన్నారు. సంబంధిత వివరాల కోసం స్థానిక వార్డు సచివాలయాన్ని సంప్రదించవచ్చునని, యువత, సంఘాలు, ఎన్ జీఓలు, వ్యాపార, విద్యాసంస్థలు సహా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి విశాఖ భవిష్యత్తు స్థితిస్థాపకతను నిర్మించడంలో భాగస్వామ్యం కావాలని జీవీఎంసీ కోరుకుంటుందని కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో జీవీఎంసీ ఎస్ ఆర్ యు ప్రతినిధి స్వప్న, వి- పుల్ ప్రాజెక్ట్ మేనేజర్ ఇమ్మానుయేల్, జూనియర్ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ఆఫీసర్ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిత్యవసర వస్తువులు సరాఫర రాసేసి డిపోలు సక్రమంగా నిర్వహించాలి

**భీమిలి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** భీమిలిపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న తగరపువలస భీమిలి ఏరియా చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ నిత్యవసరాలు సరఫరా చేసే డిపోలు సమయపాలన గాని సరుకులు సరఫరా గాని ప్రజలకు సౌకర్యంగా ఉండడం లేదు. డిపోలు నిర్వహణ ఒక సమయపాలన గాని డిపో నెంబర్లు గాని ఏమీ ఉండడం లేదు. సరుకులు తీసుకోవడానికి వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ నత్త నడకన సాగుతున్నాయి. వేగవంతం చేయాలని ఆర్డీవో ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. భీమిలి ఏరియాలో ఉన్న ప్రభుత్వ డిపోలు సక్రమంగా నిర్వహించేటట్లు జాగ్రత్తలు ప్రజలకు చూస్తారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము.ఆర్డీవో ఫీల్డ్ కి వెళ్ళనందున కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్ గారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ళ పైడిరాజు,



ఏరియా పార్టీ కార్యదర్శి కానూరి రాంబాబు, జిల్లా సమితి సభ్యుడు మోర అప్పలరాజు, సీనియర్ పార్టీ నాయకుడు చిల్లా నరసింహులు, మావూరి వీర్రాజు, ఇ మంది అప్పారావు, ముత్యాలరావు, వానపల్లి సత్య రావు, పల్లా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# టీ. నగరపాలెం- తాటితురు గ్రామంలో పొలం పిలుస్తుంది



**విశాఖపట్నం,సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** టీ. నగరపాలెం,తాటి గ్రామం లలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించటం జరిగింది .అనంతరం తాటితో గ్రామం లో ఆత్మ ఆధ్వర్యం లో నానో యూరియా పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించటం అయినది. కార్యక్రమం లో భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ మాట్లాడుతూ నానో యూరియా యొక్క ఉపయోగాలను తెలియచేసారు.గులికల రూపంలో యూరియా వేయడం వల్ల నేల యొక్క భూసారం దెబ్బతినడమే కాకుండా, ఆవిరి రూపంలో వృధా అవుతున్నది . అదే నానో యురియా వాడటం వల్ల పంటకు కావాల్సిన పోషకాలు ఆకుల ద్వారా అందించడం జరుగుతుంది , మరియు వృధా అయ్యే మోతాదు కూడా తక్కువ .నానో యూరియాను విత్తిన లేదా నాటిన 25 నుండి 35 రోజులు మధ్యలో ఒకసారి పంట పూతకు వచ్చే సమయంలో రెండవసారి పిచికారి చేసినట్లయితే మంచి ఫలితాలు వస్తాయి. వివరాల్లోకి వెళితే ఒక ఎకరానికి ఒక బస్తా ఎరువు వేయటానికి అయ్యే కూలి ఖర్చు 500 రూపాయలు, మూడు గంటల సమయం పడుతుంది.అదే నానో యూరియా ను డ్రోన్‌ద్వారా వేస్తే సమయం మరియు కూలీ ఖర్చు కూడా ఆదా అవుతుంది కనుక గత 2 సంవత్సరాలుగా మూడు మండలాల్లో నానో యూరియా ప్రదర్శనా క్షేత్రాలను ఆత్మ మరియు జాతీయ ఆహార భద్రత పథకాలు ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం అని తెలియచేసారు. అదే విదంగా మండల వ్యవసాయ అధికారి బి.శివ కోమలి పంటలకు కావలసిన పోషకాలను వాతావరణం లేదా నేల నుండి గ్రహించి మొక్కలకు అందించే జీవుల సముదాయాన్ని జీవన ఎరువులు బయో ఫెర్టిలైజర్స్ అంటారనీ, నేల లో ఉన్న సూక్ష్మజీవులు నాచు శిలీంద్రాలు మొక్కలకు ఎంతో ఉపయోగపడతాయనీ సాధారణ పైర్ల సాగుకు మధ్య వేసే పప్పు జాతి పైర్ల వల్ల సహజంగా సూక్ష్మజీవులు సంఖ్య పెరిగి భూమి యొక్క భూసారాన్ని పెంచుతాయి అని తెలిపిరి. సూక్ష్మజీవులు సహజసిద్ధంగా లేనప్పుడు జీవన ఎరువులు నేలలో కలిపినప్పుడు పోషకాలను మొక్కలకు అందించి ఎక్కువ దిగుబడులు రావడానికి ఉపయోగపడతాయి అయితే ఇవి రసాయన ఎరువుల స్థానాన్ని ఆక్రమించలేవు ఇవి వాడినందువల్ల రసాయన ఎరువుల మోతాదు కొంతమేర తగ్గించవచ్చు జీవన ఎరువులు వల్ల వాతావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చు, వాతావరణంలోనూ నేలలోని ఉపయోగించుకోలేని పోషకాలను మొక్కలకు అందుబాటులోకి తెస్తాయి ,నేల నుండి సంక్రమించే తెగుళ్లను కొంతమేర అరికట్టవచ్చు హార్మోన్లు విటమిన్లు మొక్కకు లభ్యమై పెరుగుదల వేగంగాను మరియు ఆరోగ్యకరంగా ఉండునని తెలిపిరి.జీవన ఎరువులు లో రైజోబియం అపరాల పంటల్లో ఎకరానికి గాలిలోని 20 నుండి 80 కిలోల నత్రజని స్థిరీకరించి మొక్క కు అందిస్తాయి. ఎజటోబాక్టర్ ఇవి స్వతంత్రంగా నేలలో నివసిస్తూ గాలి నుండి నత్రజని స్థిరీకరించి మొక్కలకు అందించి తద్వారా అధిక దిగుబడులు రావడానికి ఉపయోగపడతాయి. అజో స్పైరిల్లం,ఇవి కూడా గాలిలోని నత్రజని నీ స్థిరీకరించి తక్కువ సేంద్రీయ పదార్థం గల నేలల్లో కూడా అభివృద్ధి చెందుతుంది బాస్వర జీవన ఎరువులు లో ముఖ్యంగా పాస్ఫో బ్యాక్టీరియా భూమిలో లభ్యం గాని స్థితిలో ఉన్న భాస్వరాన్ని లభ్యమయ్యే విధంగా ఉపయోగపడతాయి జీవన ఎరువులు 500 గ్రాముల కల్చర్ ని ఎకరానికి అవసరమైన 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి ఎకరం నేలపై వెదజల్లాలి జీవన ఎరువులను వేడి వెలుతురు గల ప్రదేశాల్లో ఉంచకుండా మరియు రసాయన ఎరువులతోనూ పురుగుమందుల తోనూ కలపకుండా వాడాలి జీవన ఎరువులతో విత్తనాలకి శుద్ధి చేయాలనుకున్నప్పుడు ముందుగా శిలేంద్ర నాశనలతో శుద్ధిచేసి 24 గంటల తర్వాత జీవన ఎరువులను పట్టించాలి అని తెలిపిరి.అనంతరం డెమో రైతులకు నానో యూరియా మరియు బయోఫెర్టిలైజర్స్ పంపిణీ చేసితిరి.కార్యక్రమం లో అగ్రికల్చర్ అసిస్టెంట్ వాసంతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యంపై కేసు నమోదు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ అదృశ్యంపై మిస్సింగ్ కేసు నమోదు చేసిన భీమిలి పోలీసులు.పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే... విజయవాడ,కృష్ణలంక ప్రాంతానికి చెందిన బి.శివకృష్ణ చిప్పాడా దివిస్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఈయనకు 12 సంవత్సరాల క్రితం గుంటూరు ప్రాంతానికి చెందిన వెంకట ప్రమీల(32)తో వివాహం జరిగింది.ఉద్యోగ నేపథ్యంలో శివకృష్ణ భార్యతో కలిసి తగరపువలస పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్నారు.వీరికి పిల్లలు లేరు. ఇంట్లోనే ఉంటున్న ప్రమీల గత ఆరు నెలలగా ఫోన్ ఎక్కువగా చూడడంతో తరచూ భార్యభర్తల మధ్య గొడవలు జరిగేవి.అయినా ఆమె ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో అత్త మామలకు చెప్పి ఫోన్ లాక్కున్నాడు.దీంతో ఆమె మనస్థాపం చెంది ఈనెల 5వ తేదీన ఇంటి నుండి వెళ్లిపోయింది.అప్పటి నుండి ప్రమీలను వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బుధవారం భర్త,కుటుంబ సభ్యులు భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందిన ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేసిన భీమిలి సీఐ.బి.తిరుమల రావు దర్యాప్తు నిమిత్తం ఈ కేసును హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవికి అప్పగించారు.నేటి సమాజంలో ప్రజలు కుటుంబ సంబంధాలకు దూరంగా సెల్ ఫోనే జీవితం అన్నట్లు సభ్య సమాజంలో ప్రవర్తిస్తు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం 25 గొర్రెలు మృతి



**ఆనందపురం సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం వివరాల్లోకి వెళితే ఆనందపురం మండలం మిందివానిపాలెం దగ్గరలో జాతీయ రహదారి మధ్యన రోడ్డు దాటుతుండగా పెందుర్తి నుండి ఆనందపురం వైపు వెళుతుండ లారీ బలంగా ఢీకొట్టడంతో 25 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి వీటి విలువ సుమారు రెండు లక్షల పై మాటే ఉంటుందని రైతులు కన్నీటి మున్నేరు గా విలపించారు ఈ గొర్రెలు పేకేరు గ్రామానికి చెందిన చందక సూర్యనారాయణ కు చెందినవి కాగా ప్రతిరోజు మేత కొరకు తీసుకొని వెళ్తూ ఉంటాడు ఈ క్రమంలోనే ఈ ప్రమాదం జరిగిందని రైతులు కన్నీటి పరిమితం అయ్యారు ప్రభుత్వ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు సంఘటనా స్థలానికి హైవే పెట్రోలింగ్ ట్రాఫిక్ పోలీసులు చేరుకొని లారీని అదుపులోకి తీసుకొని స్టేషనుకు తరలించారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్ పై గ్రామాల్లో అవగాహన



**ఆనందపురం, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో మొబైల్ ఐసీటీసీ బృందం బుధవారం మద్ది, బోణి గ్రామాల్లో హెచ్ఐవి/ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించింది.ఈ కార్యక్రమంలో మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ అర్జున్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన వెంటనే, తొలి త్రైమాసికంలోనే హెచ్ఐవి మరియు సిఫిలిస్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలా చేస్తే శిశువులను సంక్రమణ ప్రమాదం నుంచి కాపాడవచ్చని ఆయన వివరించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడమే కాకుండా, అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 44 మందికి రక్తపరీక్షలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్.టి కిషోర్ కుమార్, లింక్ వర్కర్ ఎం. జ్యోతి, ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం ఎస్కే బాజియా, అనురాధ, కొండమ్మ, వెంకటలక్ష్మి, సన్యాసమ్మ, అంగన్వాడీ టీచర్ గౌతమీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 12 వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఆరిలోవ, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 12 వ వార్డు పెదగదిలి శివాలయం వీది, కొండవాలు ప్రాంతాలలోసుమారు 65.35 లక్షలు రూపాయిల జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లు, కాలువలు, నిర్మాణ పనులు ప్రారంభించుటకు బుధవారం విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ బాబు మాట్లాడుతూ ఇప్పటికే ఈ కొండ వాలు ప్రాంతాలలో రక్షణ గోడలు నిర్మాణం పూర్తి చేసామని , అంతేకాక యూజీడీ, పనులు కూడా ఈ వారంలోనే ప్రారంభించునున్నట్లు తెలిపారు. పనులు ఇంకా పెండింగ్ ఉన్నట్లయితే ప్రతిపాదనలు తయారు చేయాలని జీవీఎంసీ, ఇంజినీరింగ్ అధికారులు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసిరావు, వార్డుఅధ్యక్షులు గాడి సత్యం, వార్డు ఇంచార్జి, ఒమ్మి అప్పలరాజు,9వ వార్డ్ ఇంచార్జి, బుడుమూరి గోవింద్,పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి పోలరావు, పార్లమెంట్ సెక్రటరీ, ఏడువాక సన్యాసిరావు,వార్డు సెక్రటరీ పోతిన భరత్, నాయకులు దువ్వి తాతారావు, దువ్వి సంతోష్, వానపల్లి గణేష్,ఒమ్మి అప్పలరాజు, జగదీష్, వెంకటనాయుడు గణపతి, ఆనంద్, జనసేన నాయకులు ధూళి రఘు, జీవీఎంసీ ఏఈ వెంకట్రావు, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభం ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు పదోన్నతి



**పద్మనాభం, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** మండలం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం విజయకుమార్ కు పదోన్న లభించింది. ఆయన డి ఎల్ డి ఓ గా పదోన్నతికి ఎన్నికయ్యారు. ఆయన పదోన్నతపై అల్లూరి సీతారామరాజు జిల్లా కి బదిలీ కానున్నారు. ముంచంగి పుట్ట మండలంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా తన ప్రస్థానం మొదలైందని అంచెలంచెలుగా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ మండల పరిషత్ లోనే కాక జిల్లా పరిషత్ లో కూడా పనిచేశానని ప్రతిచోట అందరి సహాయ సహకారాలతో సమర్ధవంతంగా పనిచేయగలిగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను భీమిలి ఏఎంసీ చైర్మన్ కె రామస్వామి నాయుడు, మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు, టిడిపి మండల అధ్యక్షుడు కోరాడ రమణ, పద్మనాభం సీనియర్ టిడిపి నాయకుడు కంటుబోతు ఎర్రినాయుడు ఆయనను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మనాభం ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తనదైన శైలిలో ముద్ర వేశారని, పింఛన్ల పంపిణీ దగ్గర నుంచి ప్రతి అంశంలో కూడా మండలాన్ని జిల్లాలో మెరుగైన స్థానంలో ఉంచారని ఆయన సేవలు వెలకట్టలేనివని మరింత ఉన్నత స్థానంలో ఆయన ఉండాలని ఆశిస్తున్నట్లు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# 10వవార్డులో ష్యూరిటీ - మోసం గ్యారంటీ

**- సమన్వయకర్త మొల్లి అప్పారావు**

**ఆరిలోవ, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 10 వ వార్డు, బూత్ నంబర్ 74, 75 కావ్య హాస్పిటల్ ఎదురు రోడ్డు నుండి గడప గడపకు బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలోవార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకసారి గుర్తు చేస్తూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎంచుకున్న తిరోగమన విధానాలను ప్రజలకు వివరిస్తూ గతంలో వైస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో 3 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి బోండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు, మహిళ అధ్యక్షురాలు ఇట్ల వరలక్ష్మి,



యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీ రామ్, బూత్ ఏజెంట్లు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సకాలంలో జీతాలు ఇవ్వని సినర్జిస్ కంపెనీ



**అక్కయ్యపాలెం, సెప్టెంబర్10 మేజర్ న్యూస్ :** దువ్వాడ లో ఉన్న సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్ కంపెనీ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ, చెల్లించడం లేదని ఆ కంపెనీ ఉద్యోగుల సంఘం నాయకులు బుధవారం విశాఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.కె రాజు ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. గతంలో మేనేజ్మెంట్ కి పనుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు తెలియజేశారు.

కంపెనీ ఉద్యోగుల సమస్యలను విన్న కె కె రాజు మీకు అన్ని విధాలుగా వైఎస్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కంపెనీ మేనేజ్మెంట్ తో మాట్లాడి మీకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసే విధంగా మాట్లాడుతాము అని అన్నారు ఈ కార్యక్రమంలో సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్ కంపెనీ ఉద్యోగ సంఘం ప్రెసిడెంట్ ఎం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ దేవదాస్ , కంపెనీ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు

# వెర్నిదుర్గానగర్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**

ఆరిలోవ, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 13వ వార్డు వెర్నిదుర్గా నగర్ లో సిసి రోడ్లు కాలువలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోటి 23 లక్షల రూపాయల జీవీఎంసీ నిధులతో వేర్నిదుర్గా నగర్, శివాజీ నగర్ లో రహదారులు కాలువలు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. పనులను సత్వరమే ప్రారంభించి, సకాలంలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ వెంకట్రావు, వాటర్ వర్క్ ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వార్డు కార్పొరేటర్ సునీత, వార్డు అధ్యక్షులు పాత్రకొండ ధర్మారావు, సెక్రటరీ యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి,మహిళాఅధ్యక్షురాలుమజ్జిరమణి, బీసీ సెల్



అధ్యక్షులువడిసెల శ్రీను, గ్రామ అధ్యక్షులు టిడిపి నాయకులుపిఐ.బాలరాజు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఐక్య పిలుపు - ఏపీటీఎఫ్ నిరసన వారం ప్రారంభం



**ఆనందపురం, సెప్టెంబర్10 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు నిరసన వారాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించింది. జిల్లా ఏపీటీఎఫ్ సూచనలతో ఆనందపురం మండల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉపాధ్యాయ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లలో పెండింగ్ డీఏలు విడుదల, సిపిఎస్ రద్దు, మెమో 57 అమలు, 12వ పిఆర్సి కమిషన్ నియామకం, బకాయిల చెల్లింపులు, ఈహెచ్ఎస్ పరిమితి పెంపు, యాప్‌లు మరియు అసెస్మెంట్ బుక్లెట్ విధానాల రద్దు ఉన్నాయి. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉపాధ్యాయ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో వరాహమూర్తి, అప్పన్నాయుడు, ఆర్.ఎ.నాయుడు, బాబురావు, బోజంగి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మాజీ అధ్యక్షుడు జి.గంగాధరుడు అధ్యక్షత వహించారు.




## సమాచార శాఖ ఏడీ లోచర్ల రమేష్‌కు డీడీగా పదోన్నతి



**పార్వతీపురం, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, సహాయ సంచాలకులు లోచర్ల రమేష్ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ)గా పదోన్నతి పొందారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెలలో జరిగిన శాఖాపరమైన పదోన్నతుల కమిటీ (డీపీసీ)లో రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురు ఏడీలకు – పి. వెంకటరాజు గౌడ్, పి భాస్కర నారాయణ, ఎం వేలాయుధం, పి.వేణుగోపాల్ రెడ్డి, డి .రమేష్, లోచర్ల రమేష్ కు పదోన్నతి కల్పించారు. రమేష్ కు డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి రావటంపై సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. 1996 సంవత్సరంలో ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా సహాయ పౌర సంబంధాల అధికారిగా ఎంపికై హైదరాబాద్, విశాఖపట్నం, పాడేరు, టెక్కలి, పార్వతీపురం, శ్రీకాకుళంలలో వివిధ హోదాల్లో పనిచేశారు.

# మైనారిటీ చేతి వృత్తిదారులకు ఋణ సదుపాయం

## మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్ ఈడీ షేక్ మహబూబ్ షరీఫ్




**పార్వతీపురం, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** జిల్లాలోని మైనారిటీ వర్గాలకు చెందిన వివిధ చేతి వృత్తిదారులను ఆర్థికంగా ప్రోత్సహించే దిశగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద రుణ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు మైనారిటిస్ ఫైనాన్సు కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు షేక్ మహబూబ్ షరీఫ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 18 ఏళ్లు నిండిన మైనారిటీ వర్గాల్లోని (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శికులు)18 రకాల వృత్తి పని చేసుకునే వారు ఈ పథకానికి అర్హులని అన్నారు. సాంప్రదాయ కుల వృత్తులైన వడ్రంగి,బంగారు ఆభరణాలు తయారు చేసే స్వర్ణకారులు, శిల్పాలు, విగ్రహాలు తయారుచేసే వారు, బుట్టలు/చాపలు, మట్టి పాత్రలు తయారుచేసే కుమ్మరి వారు, చీపుర్ల తయారీదారులు, దోబీ, టైలర్, చేపల వలలు తయారు చేయువారు, చెప్పులు కుట్టేవారు, తాపీ కార్మికులు క్షవర వృత్తిదారులు, సంప్రదాయ బొమ్మలు, పూలదండలు, పడవల తయారీ దారులు, ఇంటి తాళాలు తయారీదారులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు.

గతంలో కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం వద్ద నుంచి ఎలాంటి రుణాలు తీసుకుని ఉండరాదని, కుటుంబంలో ఒకరు మాత్రమే ఈ పథకానికి అర్హులని, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే పథకానికి అనర్హులని స్పష్టం చేశారు. ఆసక్తి, అర్హత గల వృత్తిదారులు తమ ధృవీకరణ పత్రాలతో మీ సేవా, CSC కేంద్రాల్లో www.pmvishwakarma.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చునని అన్నారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, బ్యాంకు పాస్ పుస్తకం తప్పనిసరిగా కలిగి ఉండాలని, ఇతర వివరాల కొరకు కార్యనిర్వాహక సంచాలకులు, మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్, విజయనగరం వారిని సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 10 (మేజర్ న్యూస్) :** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గరుగుబిల్లి మండలం కొంకడివరం, బురదవెంకటపురం గ్రామాలకి చెందిన అల్లు సత్యన్నారాయణ, పైలా జగదీష్ అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారనే విషయం ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు దృష్టికి రావడంతో, వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయమందేలా కృషి చేసి,సహాయనిధి నుండి అల్లు సత్యనారాయణకి 1,85,000, పైలా జగదీష్‌కి 1,69,323 రూపాయల చెక్కులను బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గుమ్మ లక్ష్మీపురంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందించిన ఆర్థిక సహాయమే అందుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి మండలం నాయకులు మరడన తవిటినాయుడు, ముదిలి బాబు విజయవాంకుశం, నారాయణస్వామి నాయుడు, జగదీష్ పాల్గొన్నారు.

# హెచ్.కారడవలస గ్రానైట్ క్వారీపై ప్రజాభిప్రాయ సేకరణ




**పార్వతీపురం, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** హెచ్ కారడవలస గ్రానైట్ క్వారీ పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. మండలంలోని హెచ్ కారడవలస గ్రామ రెవెన్యూ, పెదకొండపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోగల వెలుగులో మెట్ట కొండ గ్రానైట్ తవ్వకానికి అనుమతుల కోసం స్థానిక ఆర్డిఓ హేమలత, కాలుష్య నియంత్ర మండలి శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం అధికారి సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కలోనూ గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు. ముందుగా అధికారులు మాట్లాడుతూ వెంకట సాయి గ్రానైట్స్ అనే సంస్థ క్వారీ తవ్వకాలకు అనుమతి కోరుతున్నదని తెలియజేస్తూ చుట్టుపక్కల ఆ సంస్థ చేయవలసిన అభివృద్ధిని తెలియపరిచింది. అనంతరం అధికారులు ప్రజలను ఉద్దేశించి వారి యొక్క అభిప్రాయా లను తెలియజేయవలసిందిగా కోరారు. అనంతరం ప్రజలు మాట్లాడుతూ తమతమ అభిప్రాయాలను తెలియజేశారు. కొందరు గ్రామస్తులు మౌలిక సదుపాయాల గురించి, పర్యావరణ పరిరక్షణ గురించి తమ అభిప్రాయాలను అధికారుల ముందు ఉంచారు. అనంతరం యాజమాన్యం మాట్లాడుతూ క్వారీ నిర్వహణ ప్రారంభించగానే ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి అన్నీ మౌలిక సదుపాయాలు, ప్రజల అభిప్రాయం, భిష్టానం మేర అన్ని సమకూర్చుతామని అన్నారు. కొంతమంది ప్రజలు క్వారీ నిర్వహణను వ్యతిరేకించగా అధికారులు మాట్లాడుతూ ఇది ప్రస్తుతం అభిప్రాయ సేకరణ అని, అందరి అభిప్రాయాలను పైకి అధికారులకు పంపించడం జరుగుతుందని అనంతరం పైనుంచి తుది ఉత్తరాలు వెలివేడుతాయని అన్నారు.

## మక్కువ ఎంపీడీవోగా అర్జునరావు బాధ్యతలు స్వీకరణ

### – ప్రభుత్వ సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి

### – ప్రత్యేక అధికారి కె.సత్యనారాయణ రెడ్డి





**మక్కువ, సెప్టెంబర్ 11,(మేజర్ న్యూస్) :** మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్.అర్జునరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ ఎంపీడీవో గా పనిచేసిన డిడి స్వరూపరాణి సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో గరుగుబిల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా పనిచేసిన ఎన్ అర్జునరావు ను మక్కువ ఎంపీడీవోగా (ఎఫ్ఎసి) నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు ఆయన మక్కువ ఎంపీడీవోగా బుధవారంనాడు బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన అర్జున్ రావుకు కార్యాలయ సిబ్బంది పుష్ప పిచ్చల అందజేసి అభినందించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి కె.సత్యనారాయణరెడ్డి తో కలిసి పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలములో జరుగుతున్న కౌసల్యం సర్వే, ఈపిటిఎస్ నందు డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాలని కార్యదర్శులకు సూచించారు. పి జి ఆర్ ఎస్ (గ్రీవెన్స్) లు వెంటనే పరిష్కారించాలని ఆదేశించారు. అలాగే ఇతర అభివృధి కార్యక్రమాలపై కార్యదర్శులకు సూచనలు చేశారు. ప్రభుత్వ సర్వేలు నిర్దేశిత సమయములో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశానికి మండల డిప్యూటీ ఎంపీడీవో ఎన్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**సీతానగరం సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 15 నుండి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యూటీఎఫ్ జరపతల పెట్టిన “రణభేరి” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలలో ఉపాధ్యాయులతో కలిసి రణభేరి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు పరిష్కారం చూపడం లేదని, బదిలీలు, ప్రమోషన్లు పూర్తై మూడు నెలలు కావస్తున్నా ఉపాధ్యాయులను పాత స్థానాల్లో కొనసాగిస్తున్నారని, మూడు నెలలుగా ఎంటీఎస్ ఉపాధ్యాయులు జీతాలు ఇవ్వలేదని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పై సమస్యలన్నీ పరిష్కారం కొరకు యుటిఎఫ్ రణభేరీ కార్యక్రమాన్ని జరపతల పెట్టిందని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులం దరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 25 తేదీ న విజయవాడ లో జరుగు బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.శ్రీనివాస రావు సీతానగరం మండల యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, బి.ప్రసాదరావులతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు పాత్ర ద్రావణం, పేడమూత్రం-ఇంగువ ద్రావణం తయారీ



**బాడంగి, సెప్టెంబర్ 10 (మేజర్ న్యూస్) :** మండలంలోని కోడూరు గ్రామంలో రైతుల సమక్షంలో బుధవారం సామూహికంగా 200 లీటర్ల పలు పాత్ర ద్రావణం తయారు చేశారు. అలాగే బాడంగి గ్రామంలో మహిళా రైతుల ఆధ్వర్యంలో 30 లీటర్ల పేడమూత్రం-ఇంగువ ద్రావణం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై.సత్యనారాయణ (ఎల్ 2) మాట్లాడుతూ "కషాయాలు ఉండగా రసాయనాలు దండగ" అనే కాన్సెప్ట్ తో సహజ పద్ధతుల్లో తయారు చేసిన ఈ ద్రావణాల వలన పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయి. తెగుళ్ళు, చీడపురుగులు తగ్గుతాయి.

అంతేకాదు రసాయన మందుల వినియోగం తగ్గించుకోవడం ద్వారా రైతులు పెట్టుబడులు కూడా తగ్గించుకోవచ్చు" అని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళా రైతులు, ఐసిఆర్‌పిలు ఎం.సుభద్ర, టి.రామలక్ష్మి, ట్రైనింగ్ ఐసిఆర్‌పి బి.చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు సకాలంలో యూరియా అందించాలి

### – సిపిఐ నాయకులు డిమాండ్



**బొబ్బిలి, సెప్టెంబర్ 10: మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఉన్నటువంటి రైతన్నలకు పూర్తి స్థాయిలో సరిపడే యూరియాను కూటమి ప్రభుత్వం పాలకులు అందించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న డిమాండ్ చేశారు. బుధవారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత లేదని పాలకులు చెప్పడం హాస్యస్పదం అన్నారు. ఒక్క యూరియా బస్తా కోసం మహిళలు, పురుషులు చిన్నా, పెద్ద తేడా లేకుండా రైతు సేవా కేంద్రాలు పిఏసిఎస్ సొసైటీల వద్ద రోజులు తరబడి వేచి ఉండడం పాలక పక్షానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గత మూడు నెలల నుండి రైతులు యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారని. రాష్ట్ర ప్రభుత్వం సరిపడా యూరియా అందిస్తే మరి ఆ యూరియా ఏ బ్లాక్ మార్కెట్లకు వెళుతుందని. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి ఆలోచన చేయాలని కోరారు. అప్పుడప్పుడు విడుదల చేసిన యూరియా అధికార పార్టీ నాయకులు చేతి వాటము ప్రదర్శించి తన్నుకు పోతున్నారు దీంతో యూరియా అందరికీ అందడం లేదని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేసి యూరియా కొరతను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునకాల శ్రీనివాస్, సిపిఐ పార్టీ పట్టణ నాయకులు వై బాబ్జి పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 57ను అమలు చేయాలి

### – పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాంబాబు



**మెరకముడిదాం సెప్టెంబరు 10 మేజర్ న్యూస్ :** జీవో నెంబర్ 57 ను రద్దు చేయాలని అలాగే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి రాంబాబు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మెరకముడిదాం మండలం ఇప్పలవలస గ్రామ పాఠశాలను పిఆర్టియు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ రాంబాబు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ 2023 వారికి జీవో నెంబర్ 57 అమలు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అందరికీ అందించాలని కోరారు. టెట్ ఎగ్జాం నుండి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలన్నారు. డీఈవో పూల్లో ఉన్న తెలుగుపండిట్లకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రావిడెంట్ ఫండ్ స్లిప్పులు ఆన్లైన్లో పెట్టి ఉపాధ్యాయులకు అందుబాటులోకి తీసుకురావాలని రాంబాబు కోరారు. స్కూల్ అసిస్టెంట్స్ కి మాన్యువల్ కౌన్సిలింగ్ బదిలీలలో కల్పించి సిపిఎస్ రద్దు చేయాలని, ఏపీజిఎల్ఐ బాండ్స్ రిలీజ్ చేయాలని అన్నారు. ఈయన వెంట సింహాద్రి. కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఎపిఆర్ డిసి డైరెక్టర్‌గా అప్పలనాయుడు




**విజయనగరం టౌన్ సెప్టెంబర్ 10: మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం ఐటీడీపీ రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి కెల్ల అప్పలనాయుడును రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించారు. నగరంలో శాంతినగర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ కెల్ల వరలక్ష్మి, సూరిబాబు దంపతుల కుమారుడైన అప్పలనాయుడు టిటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఎపిఆర్ డిసి డైరెక్టర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రమంత్రి లోకేష్, విజయనగరం ఎమ్మెల్యే అందించి విజయలక్ష్మి గజపతిరాజుకు అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలను సాధించడమే లక్ష్యం

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫేర్వెల్ కార్యక్రమంలో డిఈవీవో సురేష్ కుమార్ వెల్లడి





**పూసపాటిరేగ, సెప్టెంబరు 10, మేజర్ న్యూస్: :** ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల లక్ష్య సాధన దిశగా జిల్లాలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా వృత్తి విద్యాధికారి ఆర్ సురేష్ కుమార్ అన్నారు. పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఫెయిర్వెల్ కార్యక్రమానికి హాజరైన జిల్లా వృత్తి విద్యాధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షల్లో విజయనగరం జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు సురేష్ కుమార్ స్పష్టం చేశారు.

ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు నిష్ణాతులైన అధ్యాపకులతో విద్యాబోధనను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థులకు ఇంటర్మీడియట్లోనే సాంకేతిక విద్యతోపాటు ఒకేషనల్ కోర్సులను ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా డిఈవీవో సురేష్ కుమార్ గుర్తు చేశారు. విద్యార్థులు ఇంటర్ దశలోనే భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతకుముందు విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన వివిధ నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు డఈవీవో సురేష్ కుమార్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.హనుమంతరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## బోటిక్యూ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిరమ్మ



**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలం, జర్జాపేట గ్రామానికి చెందిన తాలాడ సంతోషి భర్త మహేష్ మాస్టర్ నెల్లిమర్ల లో బోటిక్ షాప్ ప్రారంభోత్సవం పిలుపు మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ నెల్లిమర్ల మెయిన్ రోడ్డులో సత్య థియేటర్ దగ్గర సంతోషి బోటిక్ మరియు డిజైనింగ్ షాప్ నకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి కోసం ఇటువంటి బోటిక్ ను ఏర్పాటు చేసుకోవడం మంచిదే అన్నారు. మహిళలు తమకాలపై తాము నిలబడేందుకు ఈ బోటిక్‌లు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. అందువలన నిరుద్యోగులైన మహిళలు వీటి ఏర్పాటుకు ముందుకు వస్తే మంచిదేనన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు మద్దెల వాసు, రేగాన శ్రీను, కనకల హైమావతి, 18 వార్డు కౌన్సిలర్ నల్లి శ్రీను, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, వై.యస్.ఆర్.సీ.పీ.కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతోనే ఆత్మహత్యలను నివారణ

### సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు : కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె.సి.రాజు



**బొబ్బిలి, సెప్టెంబర్ 10: మేజర్ న్యూస్ :** ఆత్మ విశ్వాసంతోనే ఆత్మహత్యలను నివారించవచ్చని ఆత్మ విశ్వాసం కోల్పోయినప్పుడే ఆత్మహత్య చేసుకోవాలని తలుస్తారని కానీ సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని రోటరీ మరియు కారుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు సూచించారు. బుధవారం స్థానిక శ్రీ సాయి డిగ్రీ కాలేజి ఆవరణంలో ఆత్మ హత్యలు నివారణ దినం నేపథ్యంలో గోడపత్రికలను ప్రదర్శించి ఆత్మహత్యలు... నివారణపై అవగాహన కార్యక్రమాన్ని కారుణ్య చీఫ్ ఆర్గనైజర్ డేవిడ్ జె.విక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జె.సి.రాజు మాట్లాడుతు ఒక్కో వయసులో ఒక్కొక్కరికి ఒక్కో సమస్యతో వారిని చుట్టుముట్టి మనిషిని బలహీన పరుస్తాయని ,మానసికంగా కృంగ దీస్తాయని, అవే ఆత్మహత్యకు ప్రేరిపిస్తాయని అన్నారు. అలాంటి సమయంలోనే ఆత్మస్థైర్యంతో ఆలోచించాలని, సమస్యకు పరిష్కారం ఆత్మహత్య కాదన్న విషయాన్ని ఆలోచన చేయాలన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటున్నదని ఒత్తిడిని అధికమిస్తే సమస్యలే ఉండవని అన్నారు. కుటుంభమైన, సమాజమైనా ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాలపై దృష్టి పెట్టాలన్నారు. మనచుట్టూ ఉన్నవ్యక్తులు ,పిల్లలు ఒత్తిడికి గురవుతున్నట్లు గమనిస్తే వారు మనసువిప్పి మాట్లాడేలా చేయాలన్నారు. వారికి మేం ఉన్నామన్న భరోసా కల్పించాలన్నారు. వారిలో వత్తిడి తగ్గించి,వారితో మాట్లాడి ధైర్యాన్ని ఇవ్వాల్సిన భాధ్యత తల్లితండ్రులపై,కుటుంభసభ్యులపై,స్నేహితులపై ఉందన్నారు. గృహ హింస,నిరుద్యోగం, ఆర్ధిక ఇబ్బందులు వల్ల యువత ఆత్మహత్యలకు పాల్పడుతుండటం బాధను కలిగించే విషయం అని అన్నారు. విద్యా సంస్థల్లో పిల్లలకు జీవితం పట్ల ఆసక్తి కలిగించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు ప్రభుత్వం కుటుంబము, విద్యాసంస్థలు మానసిక ఆరోగ్యమునకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఆత్మహత్యలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పల నాయుడు, కాలేజ్ డైరెక్టర్స్ చుక్క రమణ, శైలేంద్ర, కారుణ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఎపిఆర్ డిసి డైరెక్టర్‌గా అప్పలనాయుడు



**విజయనగరం టౌన్ సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం ఐటీడీపీ రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి కెల్ల అప్పలనాయుడును రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించారు. నగరంలో శాంతినగర్ కు చెందిన మాజీ కౌన్సిలర్ కెల్ల వరలక్ష్మి, సూరిబాబు దంపతుల కుమారుడైన అప్పలనాయుడు టిటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఎపిఆర్ డిసి డైరెక్టర్‌గా నియమించినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రమంత్రి లోకేష్, విజయనగరం ఎమ్మెల్యే అతిది విజయలక్ష్మి గజపతిరాజుకు అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులకు సకాలంలో యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** రైతులకు అవసర మైన యూరియా సకాలంలో అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు అన్నారు. బుధవారం ఆయన నెల్లిమర్లలో విలేకరులతో మాట్లాడారు. ఊరు తగలబడుతుంటే బావి తవ్విన విధంగా రాష్ట్ర ప్రభుత్వం విధానం ఉందనే అన్నారు రైతులకు ఆగస్టు సెప్టెంబరులో యూరియాతో తోపాటు ఇతర ఎరువులు అవసరముంటుందని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుపోవడం వల్ల రైతులకు ఈ పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడాలన్నారు. విస్తీర్ణం బట్టి రైతులకు ఎరువులు అందించాలని కోరారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కి తరలిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

## నానో యూరియా వాడడం వలన అధిక దిగుబడులు

### – వ్యవసాయ అధికారి కె.వి.రాం ప్రసాద్



**కొత్తవలస సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** నానో యూరియా వాడడం వలన రైతులకు అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయ అధికారి కె.వి.రాం ప్రసాద్ అన్నారు.. ఈ మేరకు ఆయన మండలంలోని కొత్తవలస 3 మరియు రెల్లి రైతు సేవ కేంద్రాల పరిధిలో బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు తగినంతగా పడటం వలన వరి పంట ఆశాజనకంగా ఉంది అని, తగినంత యూరియా అందుబాటులో ఉందని, విడతల వారీగా సరఫరా చేయబడునని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని తెలియజేసారు. అలాగే రైతులకు నానో యూరియా కూడా వినియోగంపై సూచనలు కల్పించారు, నానో యూరియా వాడకం వలన దిగుబడి వస్తుందని, పర్యావరణం మరియు నేల కాలుష్యం కూడా తగ్గుతుంది అని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. అక్కడక్కడ వరిపంటలో ఆకు ముడత మరియు త్రిప్స్ కనిపిస్తుంది అని వాటి ఉధృతి తగ్గించడం కోసం వరి మడిలో నీరు తీయాలని , అలాగే లీటరు నీటికి క్లోరోపైరిఫాస్ 2.5 మిల్లీ లీటరు కలిపి పిచికారి చేయొచ్చని తెలిపారు , ఈ కార్యక్రమం లో ఏఈఓ గణేష్, ఏంపిఎఓ కుమారి ఉద్యాన సహాయకుడు రవి ప్రకాష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# శుద్ధ జలదాత “నేరళ్లా” సుఖీభవ!

### – నేరళ్ల ధాతృత్వంతో గొట్టిపల్లికి ఆర్వో ప్లాంట్ – స్వయంగా ప్రారంభించిన నారాయణరావు

### – కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ రమేష్



**మెరకముడిదాం సెప్టెంబరు 10 మేజర్ న్యూస్ :** మండలంలోని గాదెల మర్రివలస మాజీ సర్పంచ్, “విజయలక్ష్మి ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ నేరళ్ల నారాయణరావు “ మరోసారి తన ధాతృత్వాన్ని చాటుకొని గొట్టిపల్లి సర్పంచ్, గ్రామ ప్రజలతో జేజేలు అందుకున్నారు. కొద్దిరోజుల క్రితమే స్వగ్రామం గాదెల మర్రివలసలో సుమారు ఐదు లక్షల రూపాయల సొంత నిధులతో ఆర్వో ప్లాంట్ మంచి నీటిని శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు చేసి స్థానికులకు శుద్ధజలం అందించిన నారాయణరావు, తాజాగా గొట్టిపల్లి గ్రామంలో కూడా తాను ఎండీగా ఉన్న “విజయలక్ష్మి ప్రాజెక్టు” కింద అయిదు లక్షల రూపాయల నిధులతో శుద్ధజలం ప్లాంటును ఏర్పాటు చేసి బుధవారం తన చేతుల మీదుగా ప్రారంభించి సేవాస్ఫూర్తిని చాటుకున్నారు. ఈసందర్భంగా ఆయన తన సందేశంలో.. రక్షిత జలంతో ప్రజారోగ్యం పదిలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని మించిన మహాభాగ్యం లేదన్న పెద్దల వాక్కులే శుద్ధజలం ప్లాంట్ల ఏర్పాటుకు ప్రేరణ అని తెలిపారు. తనకు భగవంతుడు ఇచ్చిన అవకాశం మేరకు సేవా కార్యక్రమాలు చేపడుతుంటానని చెప్పారు. ఇందులో తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉందని నేరళ్ల నారాయణరావు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ సుంకర రమేష్ తన ప్రసంగంలో నేరళ్ల నారాయణరావు సొంత నిధులతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి శుద్ధజలం అందించిన ఆయనకు స్థానికులు రుణపడి ఉంటారని సర్పంచ్ రమేష్ పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ ట్యాంకును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళలు తలపై నీటిపాత్రలు పెట్టుకొని రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నేరళ్ల నారాయణరావు కుటుంబ సభ్యులతోపాటు డాక్టర్ జ్యోతి, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, మహిళా సంఘ సభ్యులు, యువత పాల్గొన్నారు.

ఇలా ఉండగా, నారాయణరావు సేవా తత్పరతను స్థానికులతోపాటు మండలవాసులు కూడా ప్రశంసిస్తున్నారు. పేదసాదల పెన్నిధిగా కొనియాడుతున్నారు. ప్రచారానికి దూరంగా కొన్ని బీద కుటుంబాలను విద్య వైద్యపరంగా ఆదుకుంటున్న నారాయణరావు ఎంతోమందికి ఆదర్శ ప్రాయులని అభివర్ణిస్తున్నారు. ఏదేమైనప్పటికీ, సేవాగుణం, పరోపకారం మూర్తీభవించిన నేరళ్ల నారాయణరావు స్ఫూర్తిప్రదాత అని చెప్పడం అతిశయోక్తి కానే కాదు.

# ఉపాధ్యాయ వృత్తిలో మీ సేవలు మరువలేనివి

### – అప్పలనారాయణ మేడం సన్మాన సభలో వక్తలు ప్రశంసలు



**మెరకముడిదాం సెప్టెంబర్10 మేజర్ న్యూస్ :** జి. అప్పలనారాయణ మేడం అపారమైన కృషికి అంకితభావానికి జిల్లా ఉత్తమ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఆనందదాయకమని వక్తలు ప్రశంసించారు. సమాజం అభివృద్ధి చెందాలంటే అందులో ఉపాధ్యాయుని పాత్ర కీలకం. సమాజంలో ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులు. వారి సేవలు వెలకట్టలేనివి. రేపటి పౌరుల అందమైన జీవితాలలో జ్ఞాన జ్యోతులు వెలిగించుటలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం. ఈ నేపధ్యంలో బోధనా నైపుణ్యానికి గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శ్రీమతి జి. అప్పలనారాయణ మేడం గారికి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది ఇప్పలవలస యూపీ పాఠశాల అధ్యాపక బృందం. ఇప్పలవలసలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన అప్పల నారాయణ సేవలు వెలకట్టలేనివని, విద్యార్థులకు జ్ఞానాన్ని పంచడమే కాకుండా, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని, ఆమె బోధనా పద్ధతుల్లోని సృజనాత్మకత, ముఖ్యంగా పాఠాలు చెప్పే మెటీరియల్ తయారీలో అప్పలనారాయణ మేడమ్ నైపుణ్యం నిజంగా ప్రశంసనీయమన్నారు. ఆమె రూపొందించే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కేవలం బోధనా సాధనం కాదని అది ఒక కళాఖండమని ప్రశంసించారు. దీని ద్వారా క్లిష్టమైన అంశాలు కూడా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా చేశారని అన్నారు.

అప్పలనారాయణ మేడమ్ అవార్డు సందర్భంగా పాల్గొన్న ఇప్పలవలస పాఠశాల అధ్యాపకులు కు, సన్మానం విజయవంతం కావడానికి సహకరించిన పాఠశాల యాజమాన్య కమిటీ, పాఠశాల సిబ్బంది, మరియు విద్యార్థులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.. శ్రీమతి అప్పల నారాయణ మేడం గారి అంకితభావం, నిస్వార్థ సేవలు మనందరికీ స్ఫూర్తి నిచ్చాయి. ఆమె బోధనలో చూపిన మెలకువలు, విద్యార్థులపై ఆమెకున్న ప్రేమ తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఈ అభినందనలు కేవలం మాటలు కావు, విద్యారంగానికి మీరు చేస్తున్న అమూల్యమైన సేవలకు మా కృతజ్ఞతా చిహ్నం అంటూ, మీరు మరెన్నో విజయాలు సాధించి, మరింత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేయాలని మనసారా కోరుకుంటున్నామని అధ్యాపక బృందం భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమానికి పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత జి.అప్పలనారాయణ మేడంను అభినందించారు.

## ఇంటింటి సర్వే విధుల నుంచి విముక్తి కల్పించాలి : గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక విజ్ఞప్తి

**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 10 : మేజర్ న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి సర్వే విధుల నిర్వహించడం వల్ల క్షేత్రస్థాయిలో తీవ్ర అవమానాలకు గురవుతున్నామని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలుగుతున్నందున ఇంటింటికి తిరిగి నిర్వహించే సర్వేలు, ఇతర పనుల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్యకు ఐక్యవేదిక ప్రతినిధులు ఎస్ ఉదయ్ కుమార్, రమేష్,పి.శ్రీకాంత్, ప్రేమ్ సాయి ఒక వినతి పత్రం అందజేశారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతృశాఖకు అప్పగించాలని, సమయపాలన లేని ఒత్తిడితో కూడిన విధుల నుంచి విముక్తి కల్పించాలని వారు కోరారు. అలాగే నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ఆరేళ్ళ ఒకే క్యాడర్ లో సర్వీస్ చేసిన వారికి ఎఎఎస్ ప్రకారం స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని చెప్పారు. అలాగే మరికొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించాలని వారు కోరారు.



# మహెూన్నతమైన పురస్కారం సూర్యనారాయణకే సొంతం



**– రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సత్కారం**

**భోగాపురం, సెప్టెంబర్ 10: మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తిలో బ్రాండ్ అంబాసిడర్ గా ఒక ముద్ర వేసుకొని రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన నచ్చిరెడ్డి. సూర్యనారాయణను ఎంతైనా ప్రశంసించాల్సిన అవసరం ఉంది. ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడా సామార్థ్యం ఎప్పుడైతే ఇవ్వగలమో వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసినట్లు అవుతుందని ఇక్కడ నిరూపితమైంది. భోగాపురం మండలం రావాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణను ఇటీవల ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సన్మాన కార్యక్రమం ద్వారా ఆయనకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా హెచ్ఎం అసోసియేషన్ డిసి బోర్డ్ సెక్రటరీ టి.సన్యాసి రాజు న్యాయబద్ధమైన పాత్రకు ప్రాణం పోయడమంటే ఈ సత్కారం రుజువు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రావాడ, తుడెం ప్రధానోపాధ్యాయులు ఎం. ఎ.సూర్యనారాయణ, అప్పన్న, నగేష్, పీడీ సత్యనారాయణ, గ్రామ పెద్దలు వాసుదేవ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో ప్రయోజనాలు ఎన్నో....నానో యూరియాతో ప్రయోజనాలు ఎన్నో





**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** ప్రస్తుతం రైతులు పంటలకు వేస్తున్న గుళికల రూపంలో ఉన్న యూరియా కారణంగా భూసారం దెబ్బ తినడంతో పాటు, పర్యావరణ కాలుష్యం, అంతేకాకుండా కంపెనీలకు సబ్సిడీ, రవాణా సమస్యలు అధికమవుతున్నాయి. ఈ క్రమంలో సాధారణ యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ.. అదే స్థాయిలో మొక్కకు అవసరమైన నైట్రోజన్ అందించేలా నానో యూరియా( ద్రవ రూపంలో) అందుబాటులోకి వచ్చింది. గత ఏడాది అందుబాటులోకి వచ్చినా దీని వినియోగంపై రైతులకు సరైన అవగాహన లేకపోవడంతో.. ఉన్న యూరియానే పాత పద్ధతిలోనే రైతుల పంటలకు వేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల నానో యూరియా వాడకం పై రైతులు శ్రద్ధ చూపేలా అవగాహన కల్పించాలని అధికారులకు సిబ్బందికి ఆదేశించడం జరిగింది. ఈ క్రమంలో జిల్లాలోని అన్ని మండలాలలో వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. దత్తిరాజేర మండలంలో ఇటీవల జిల్లా శిశు సంక్షేమ శాఖ పిడి, మండల ప్రత్యేక అధికారిణి విమల రాణి, వ్యవసాయ అధికారిణి అనురాధ, సిబ్బందితో కలిసి డ్రోన్ టెక్నాలజీతో క్షేత్రస్థాయిలో నానో యూరియా పిచికారి చేపట్టి, ఉపయోగాలను రైతులుకి అవగాహన కల్పిస్తున్నారు.

**ప్రయోజనాలు:** నానో యూరియా, నానో టెక్నాలజీ ఆధారితమైన ద్రవ రూప ఎరువు. సాంప్రదాయ యూరియా కంటే తక్కువ మోతాదులో ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఇది పంటలకు నత్రజని అందించడంతోపాటు, నీరు గాలి కాలుష్యం తగ్గించడంతోపాటు పర్యావరణ ప్రయోజనాలును అందిస్తుంది. 45 కిలోల యూరియా కు, 500 ఎంఎల్ బాటిల్ సమానమని, పని చేసే సామర్థ్యం నానో యూరియాకి ఎక్కువ గా ఉంటుందన్నారు. నాట్లు వేసిన 30 రోజులు తర్వాత పిచికారి చేసుకోవచ్చని మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందించి పంట దిగుబడి పెంచుతుంది.

# బొబ్బిలి నియోజకవర్గంలోని చదువుతున్న విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలి



**బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే బేబినాయనకి ఎస్ఎఫ్ఐ వినతి**

**బొబ్బిలి, సెప్టెంబర్ 10 :** విద్యార్థి, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పోరాటం చేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తరపున విద్యార్థుల సమస్య ను మీ ముందు తీసుకురావడానికి మా కర్తవ్యం గా భావిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం కోటలో ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) కు ఎస్ ఎఫ్ ఐ నాయకులు పలు సమస్యల తో కూడిన వినతి పత్రం అందజేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని, జీవో నంబర్ 77 ను రద్దు చేసి ప్రైవేటు పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవాలని కోరారు. మెస్ చార్జ్ 3000 పెంచాలని, బొబ్బిలి మండల కేంద్రంలో గవర్నమెంట్ జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి,సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవనాలు అలాగే మౌలిక సదుపాయాలు కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి అని ఎమ్మెల్యే మన బొబ్బిలి నియోజకవర్గం విద్యార్థుల సమస్యను తక్షణ చర్యలు తీసుకొని పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటారని, బొబ్బిలి నియోజకవర్గం ఎస్ ఎఫ్ ఐ కమిటీ గా మేము దృఢంగా విశ్వసిస్తున్నాము అంటూ బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే కి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ఇవ్వటం జరిగింది. దానికి ఎమ్మెల్యే బేబినాయన స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె. మణి కుమార్, జిల్లా కమిటీ సభ్యులు శివ,కిరణ్, మండల నాయకులు జానీ, మహేష్, తారక్, గజేంద్ర అలాగే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవులు మహాలయ అమావాస్య (అక్టోబర్ 22 వ తేదీ) నుండి ఇవ్వాలి : ఆప్టా



**బొబ్బిలి, సెప్టెంబర్ 10: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో విజయ దశమి (దసరా) ముఖ్యమైనది. ఈ పండగ కోసం గతం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహాలయా అమావాస్య నుంచి దశమి వరకు సెలవులు ఇచ్చే అనవాయితీ ఉంది. అయితే ఈ సంవత్సరం కొత్తగా 24 వ తేదీ నుండి ఇచ్చారు. కాబట్టి దానిని మార్చి రాష్ట్రం లో అన్ని పాఠశాల లకు మహాలయ అమావాస్య నుండి సెలవులు అనగా సెప్టెంబర్ 22 నుండి సెలవులు ప్రకటించాలని ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) సంఘం పక్షాన మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు కి, పాఠశాల విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కి మరియు పాఠశాల విద్యా శాఖ కమిషనర్‌కి లేఖ ద్వారా వ్రాత పూర్వకంగా విజ్ఞప్తిచేయడం జరిగింది. మన ప్రక్క తెలుగు రాష్ట్రం తెలంగాణలో కూడా మహాలయ అమావాస్య నుండి పాఠశాలలకు సెలవులు ప్రకటించారని, మన రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి సెలవులు ఇచ్చారని, అలా కాకుండా మహాలయ అమావాస్య నుండి అనగా నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు ఇచ్చి హిందువుల మనోభావాలను గౌరవించాలని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షులు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావు లు పత్రిక ప్రకటనలో తెలియచేశారు.

# పక్కా ఓటరు జాబితా తయారీకి సహకరించాలి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** పక్కా ఓటరు జాబితా తయారీకి అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు సహకరించాలని నెల్లిమర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం నూకరాజు సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి నూకరాజు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన, పక్కా ఓటర్ల జాబితా తయారీకి ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు నిత్యం కృషి చేస్తున్నారని చెప్పారు. మృతి చెందిన, వలస ఓటర్ల పేర్ల తొలగింపునకు, బూత్ లెవెల్ ఏజెంట్ ల జాబితాను త్వరితగతిన పంపించి రాజకీయ పక్షాలు సహకరించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువత కొత్తగా ఓటు నమోదు చేసుకునేలా గ్రామాల్లో రాజకీయ పార్టీ నాయకులు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్లో భవనాల పరిస్థితి, మౌలిక సదుపాయాలు విషయంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు కె శ్రీకాంత్, ఎన్.వి.రమణ, రాజారావు, రమణమ్మ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ వివిఆర్ జగన్నాథ రావు, రాజకీయ పక్షాల నాయకులు గేదెల రాజారావు, రేగాన శ్రీనివాసరావు, కనకల పద్మనాభం, మొయిద పాపారావు, డి. కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వినియోగంతో అధిక దిగుబడులు : ఏడిఏ భానులత



**లక్క వరపు కోట, సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్) :** నానో యూరియా వినియోగిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని వ్యవసాయ శాఖ ఏ డి ఏ భానులత అన్నారు బుధవారం కళ్లెంపూడి గ్రామం లో పంట పొలాలను క్షేత్ర స్థాయి లో ఆమె పరిశీలించి గ్రామం లోని రైతులకు నానో యూరియా పై అవగాహన కల్పించారు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగిస్తే ఉత్పాదకత పెరగడంతో పాటు ఖర్చులు తగ్గి నేల సారవంతమవుతుందని చెప్పారు. మండలంలో ప్రయివేటు డీలర్లు ఒక నెలలో ఆధార్ నెంబరు ప్రకారం ఐఎఫ్ ఎంఎస్ లో 5 బస్తాలు కంటే ఎక్కువ పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ లాగిన్ కి వెళితే సదరు డీలర్ లైసెన్స్ సస్పెండ్ చేయడానికి సిఫారుసు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో డాక్టర్ హరి కృష్ణ ఈ ఓ ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నం తీవ్ర నేరం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ కల్పన**




**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 10 (మేజర్ న్యూస్) :** ఆత్మహత్యా ప్రయత్నం నేరమని, తీవ్ర మనోవేదన నుండి బయటపడడానికి పరిష్కారం ఆలోచించాలే గాని ఆత్మహత్యే శరణ్యము కాదని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వి.కల్పన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రపంచ ఆత్మహత్యా ముందుజాగ్రత్త దినోత్సవం సందర్భంగా వి.కల్పన విద్యార్థులతో మాట్లాడుతూ... వ్యక్తులు తీవ్ర మానసిక వేదనకు గురి అయ్యేటప్పుడు ఒంటరిగా ఉండకుండా మిత్రులతోనో అధ్యాపకులతోనో, పెద్దలతోనో సమస్యను చర్చించుకుంటే పరిష్కారం దొరికి ఆత్మహత్య ప్రేత్రం కాబోరని, పనిభారం పెంచుకోవడం ద్వారా ఆత్మహత్యా ఆలోచనలు దూరం కాగలవని, మనో నిబ్బరం కలిగి ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యార్థులకు ధైర్యం, అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ రామయ్య, అధ్యాపకులు ఏ.శ్రీవాణి, తులసి, సత్యారావు, చిన్నారావు, జమ్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడుగుపడే వేళ



**భోగాపురం, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** భోగాపురం మేజర్ పంచాయతీలో దీర్ఘకాలికంగా ఉన్న ప్రధాన సమస్యను పరిష్కరించేలా యువ కెరటాలు ఆధ్వర్యంలో అడుగులు ముందుకు వేస్తున్నారు. జనసేన పార్టీ భోగాపురం క్లస్టర్ ఇంచార్జి జగదీష్ తో పాటు సిహెచ్సి అభివృద్ధి కమిటీ సభ్యులు త్రినాధ్, నాయకులు రాంబాబు, పడాల శ్రీనివాసరావు గుండపు సూరిబాబు, మాత నవీన్ తదితరులు కలిసి ఏపీవో భాగ్యలక్ష్మి తో కలిసి కోనేరును సందర్శించారు. చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించేలా ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు చేసేలా చొరవ చూపాలని కోరారు. పూర్తిస్థాయి ఎస్టిమేట్ వేయించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, ఇలాంటి అభివృద్ధి పనుల ద్వారా గ్రామం బాగుపడుతుందని ఆమె అన్నారు. దీనికి సంబంధించి ఎమ్మెల్యే మాధవి దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి పనులు పై ప్రస్తావిస్తామని నాయకులు సైతం ఆశాభావం వ్యక్తం చేశారు.

# 10 గ్రామాల నుంచి 149 రెవిన్యూ వినతులు : తహసీల్దార్



**లక్క వరపు కోట (సెప్టెంబర్) :** మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ రోజు బుధవారం నిర్వహించిన రెవిన్యూ గ్రీవెన్స్ లో 10 గ్రామాల రైతులు భూ యజమానుల నుంచి 149 వినతులు వచ్చాయి అని ఎల్ కోట మండల తహసీల్దార్ కోరాడ శ్రీనివాస్ తెలిపారు మండలం లో ఇంకా రీ సర్వే జరగని 20 రెవిన్యూ గ్రామాలలో గల రైతుల భూ సమస్యల పరిస్కారం కోసం రెండు రోజులు నిర్వహించిన ఈ గ్రీవెన్స్‌లో మెదటి రోజు మంగళవారం 102 రాగా రెండో రోజు కూడా భారీ స్పందన లభించింది అని ఈ గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తా మన్నారు బుధవారం ఎల్ కోట గని వాడ మల్లీవీడు నిడు గట్టు రేగ వెంకన్న పాలెం చందులూరు శ్రీరామ్‌పురం తామరపల్లి గజపతి నగరం గ్రామాల రైతులు పాల్గొని దరఖాస్తు చేసుకున్నారు అని ఇక్కడ డి ఫారం అలాగే ఇనాం భూములకు సంబందించిన సమస్య పరిష్కారంకి సంబందించి ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రకారం ముందుకు వెళ్ళవలసి ఉంటుంది అని మిగిలిన భూ సమస్య ల పరిష్కారం పై ద్రుష్టి పెడతాము తహసీల్దార్ అని అన్నారు అయితే ఈ ఆలోచన తహసీల్దార్ కె.శ్రీనివాసరావుదే కావడం విశేషం ఆయనే రైతులకు ఎదో ఒక మేలు చేయాలనీ అవగాహన లేక ఏళ్ల తరబడి భూ సమస్య అలాగే ఉండి పోవడం గమనించి ఈ ఆలోచన ద్వారా రైతుల నుంచి వారి వద్ద వున్నా ఆధారాలతో సమస్య పరిష్కారం దొరికితే చెయ్యాలి అనే దృఢ సంకల్పం తో ఈ గ్రీవెన్స్ పెట్టడం జరిగింది అన్నారు భూ సమస్య లేని మండలం గా ఎల్ కోట కు గుర్తింపు తేవాలి అని చేస్తున్న చిన్న ప్రయత్నం గా తహసీల్దార్ పేర్కొన్నారు ఇప్పటి కె తహసీల్దార్ కార్యాలయం లో అతి తక్కువ కాలంలో అనేక మార్పులు చేసి లంచం అనే మాట వినపడకుండా క్రింద సిబ్బంది ని హెచ్చరించి భూ సమస్యలను ఎటువంటి ప్రలోబాలు సిఫార్సులతో సంబంధం లేకుండా జెన్యూన్‌గా ఉంటే వెంటనే పరిష్కారం చూపించాలి అనే విధానం ఉద్యోగులకు అలవాటు చేసారు ఒకప్పుడు తహసీల్దార్ కార్యాలయం మధ్య వర్తులు పొలిటికల్ లీడర్లతో ఎప్పుడూ రద్దీగా ఉండేది ఇప్పుడు తహసీల్దార్ కార్యాలయం లో అటు టువంటి వాతావరణం లేదు ఇవన్నీ తహసీల్దార్ శ్రీనివాస్ చాలా స్ట్రిక్ట్ అని అందరికి ఆయన వచ్చిన కొన్ని రోజులకే అర్థం కావడం ప్రధాన కారణంగా తెలుస్తుంది.ఇన్నేళ్ల ఎల్ కోట తహసీల్దార్ కార్యాలయం చరిత్ర లో ఇటువంటి మంచి అధికారిని చూడలేదు అని ప్రజలు రైతులు అనుకుంటున్నారు

# నానో యూరియాను వినియోగించండి

## జిల్లాకు రెండు రోజుల్లో 1200 మెట్రిక్ టన్నుల యూరియా

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం, సెప్టెంబరు 10, మేజర్ న్యూస్ :** రైతులు నానో యూరియాను ఎక్కువగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించారు. రెండో విడతగా నానో యూరియాను వినియోగిస్తే మంచి ఫలితం ఉంటుందని తెలిపారు. బుధవారం నిర్వహించిన డయిల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి గుర్ల, బొబ్బిలి, మెరకముడిదాం, వంగర నుంచి నలుగురు రైతులు ఫోన్ చేశారు. జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యలను తెలియజేశారు. పొలాలకు రెండో దఫా జల్లేందుకు యూరియా కావాలని వీరు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 200 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందిని చెప్పారు. అలాగే జిల్లాకు ఐపీఎల్ కంపెనీ నుంచి కేటాయించిన 700 మెట్రిక్ టన్నులు మార్గమధ్యంలో ఉందని, ఒకటి రెండు రోజుల్లో జిల్లాకు చేరునుందని తెలిపారు. అదేవిధంగా రైలు మార్గం ద్వారా కాకినాడ నుంచి ఇంకొక 500 మెట్రిక్ టన్నులుప రెండు మూడు రోజుల్లో జిల్లాకు వస్తుందని తెలిపారు. జిల్లాలో రైతు సోదరులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని కోరారు. అలాగే జిల్లాలో 12 వేల నానో యూరియా బాటిల్స్ వివిధ మండలాల్లో అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రెండవ దఫాగా ఈ నానో యూరియాను పిచికారి చేసుకున్నట్లయితే, చాలా సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. ఒక అర లీటరు నానో యూరియా ఒక బస్తా యూరియాతో సమానంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

**డయిల్ యువర్ కలెక్టర్ వాయిదాలి :** రైతులకు తగినంత యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని, పంపిణీ కూడా సక్రమంగా జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో సమస్యలు తగ్గాయని, డయిల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి ఫోన్ చేసేవారి సంఖ్య కూడా తగ్గిందని పేర్కొన్నారు. అందువల్ల డయిల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని గురువారం నుంచి తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఇంటి పన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

### – ఇంచార్జ్ ఎంపీడీవో కేకే కుమార్ వర్మ



**సీతానగరం సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి పన్ను వసూళ్లు పై పంచాయతీ కార్యదర్శిలు. సచివాలయ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో కేకే కుమార్ వర్మ తెలిపారు ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ మేరక ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం వసూలు కాని ఇంటి పన్నులతో పాటుగా ఈ ఆర్థిక సంవత్సరం పన్నుల వసూలు ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని . గ్రామ పంచాయతీలలో కాలువలలో పేరుకు పోయిన మురుగును తొలగించి అంటువ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 15 పంచాయతీలలో జరుగుతున్న స్వామిత్వ సర్వే సకాలంలో పూర్తి చేయాలని . పంచాయతీలకు మంజూరైన 15 వ ఆర్థిక సంఘం నిధులతో క్లాప్ మిత్రాలకు జీతాలు బకాయిలు లేకుండా చెల్లించాలని నిధులను సక్రమంగా ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు ఖర్చు చేయాలనీ కార్యదర్శులను ఆదేశించడమైనది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతలకు యూరియా కష్టాలు

– యూరియా దొరక్క గ్రోమోరు వేస్తున్న పలువురు రైతులు – వ్యవసాయ శాఖ తీరుతో కర్షకులకు తప్పని కష్టాలు

– ముందస్తు ప్రణాళికలు లేక అన్నదాతలకు అరబస్తా యూరియా – యూరియాకు కొరత లేదంటూనే కోత

– యూరియా కోసం అన్నదాతల అవస్థలు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** వరి పంటల పండిస్తున్న రైతులు ప్రస్తుతం యూరియా ఆశించినంత అధికారులు సరఫరా చేయని నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో పలువురు రైతులు గ్రోమోర్ ను వేస్తున్నారు. అర బస్తా యూరియా కోసం గంటల కొలది ఎండలో నిరీక్షించి నప్పటికీ నిరీక్షిస్తున్నప్పటికీ దొరుకుతుందో లేదో తెలియని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో రేటు అధికమైనప్పటికీ పలువు రైతులు గ్రోమోర్ ను వేస్తు న్నారు. గ్రోమోర్ ధర ఎక్కువ అయిన ప్పటికీ యూరియా దొరకని కారణం గా వేయడం జరుగుతుందని రైతులు అంటున్నారు. ఒకవైపు అధికారులు మాత్రం యూరియా కొరత లేదనే కోత విధిస్తున్నారు.యూరియా కోసం ఆందోళన చెందాల్సిన పనిలేదని చేస్తున్న ప్రకటనలు ప్రకటనలకే పరిమిత మవుతున్నాయి తప్ప రైతులకు మాత్రం యూరియా అందిన దాఖలాలు కనబడడం లేదు.మునుపెన్నడూ లేని విధముగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి వరి పంటల పండిస్తు న్న రైతులకు అర బస్తా యూరియా చొప్పున పంపిణీ చేయడం పట్ల రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.




అటు వంటప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా అరకొరగా యూరియా ఎందుకు పంపిణీ చేయాలని ఆయా గ్రామాల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధి లోని శివ్వాం రైతు సేవా కేంద్రం పరిధిలోని కొత్తూరు గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అర బస్తా యూరియా పంపిణీ చేశారు.అర బస్తా యూరియా కోసం గంటల కొలదీ ఉండ వలసి వస్తోందని అటువంటప్పుడు ఎందుకు అరకొరగా యూరియా సరఫరా చేయాలని అధికారులు తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ప్రయాసలకు ఓర్చి వరి పంటలు పండిస్తున్న అన్న దాతలకు యూరియా కోసం ఇక్కట్లు తప్పడం లేదు. ఉన్నతాధికారులు మాత్రం సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రకటనలు చేస్తున్నప్పటికీ రైతులకు మాత్రం సరిపడా యురియా అందడం లేదనే చెప్పాలి.మండల వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు తయారు చేయడంలో విఫలం కావ డంతో ప్రస్తుతం యూరియా కోసం పాట్లు తప్పడం లేదని రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు ఎన్నడూ లేని విధంగా ఈఏడాది రైతులు యూరియా కోసం పనులు మానుకొని వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయినప్పటికీ యూరి యా సకాలంలో దొరికే పరిస్థితి ప్రస్తుతం కనబడడం లేదని ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు.అయితే రైతు సేవా కేంద్రా లకు అరకొరగా యూరియా బస్తాలు రావడంతో యూరియా కోసం వచ్చే రైతులు ఎక్కువ కావడంతో గందర గోల పరిస్థితి నెలకొంది.ఎక్కువ భూమి ఉన్న రైతుకు నాలుగైదు మూటలు యూరియా బస్తాల అవసరమైనప్పటికీ అర బస్తా కోసం గంటల తరబడి క్యూ లైన్ లో ఉండవలసి వస్తోందని ఆయనప్ప టికీ అందుతుందో లేదో తెలియని పరిస్థితి నెలకొనడంతో కర్షకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కర్షకుని కష్టం కడతేరేది ఎన్నడో!

**- అరబస్తా యూరియా కోసం రెండు మూడు గంటలు ఎండలో నిరీక్షణ - అవస్థలు పడుతున్నా అన్నదాతలకు అందని యూరియా**
**- నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయని అధికారులు - జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలు చేయని మండల వ్యవసాయ శాఖ**






**సీతానగరం, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** అర బస్తా యూరియా కోసం దాదాపు మూడు నుండి నాలుగు గంటలు రైతులు ఎండలో నిరీక్షిస్తున్నారు.యూరియా కోసం వచ్చే రైతులు కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆదేశాలు అమలు కాలేదు.దీంతో రైతులు యూరియా కోసం ఎండలో నిరీక్షించాల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడడంతోపాటు యూరియా కోసం అన్నదాతలకు అవస్థలు తప్పడం లేదు.ఒకవైపు అధికారులు మాత్రం యూరియా కోసం ఆందోళన చెందా ల్సిన పనిలేదని చేస్తున్న ప్రకటనలు ప్రకటనలకే పరిమిత మవుతున్నాయి తప్ప రైతులకు మాత్రం యూరి యా అందిన దాఖలాలు కనబడడం లేదు.మునుపెన్నడూ లేని విధముగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి వరి పంటల పండిస్తున్న రైతులకు అర బస్తా యూరియా చొప్పున పంపిణీ చేయడం పట్ల రైతులు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారు.అటు వంటప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా అరకొరగా యూరియా ఎందుకు పంపిణీ చేయాలని మండల పరిధి లోని ఆయా గ్రామాల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతు సేవా కేంద్రంల కు వచ్చినవి యూరియా బస్తాలు తక్కువ రైతు లు ఎక్కువ మంది కావడంతో ఇద్దరు రైతులకు ఒక యూరియా బస్తా చొప్పున పంపిణీ చేస్తున్నారు. మండలంలో దాదాపు అన్ని గ్రామాలలో ఇదే తీరు.అర బస్తా యూరియా కోసం గంటల కొలదీ ఉండ వలసి వస్తోందని అటువంట ప్పుడు ఎందుకు అరకొరగా యూరి యా సరఫరా చేయాలని అధికారు లు తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ప్రయాసలకు ఓర్చి వరి పంటలు పండిస్తున్న అన్న దాతలకు యూరియా కోసం ఇక్కట్లు తప్పడం లేదు. ఉన్నతాధికారులు మాత్రం సరిపడా యూరియా నిల్వ లు ఉన్నాయి రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రకటనలు చేస్తున్నప్పటికీ రైతులకు మాత్రం సరిపడా యురియా అందడం లేదనే చెబుతున్నారు.మండల వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు తయారు చేయడంలో విఫలం కావ డంతో ప్రస్తుతం యూరియా కోసం పాట్లు తప్పడం లేదని రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గతం లో ఎన్నడూ లేని విధంగా ఈఏడాది రైతులు యూరియా కోసం పనులు మానుకొని వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయినప్పటికీ యూరి యా సకాలంలో దొరికే పరిస్థితి ప్రస్తుతం కనబడడం లేదని ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు. అయితే రైతు సేవా కేంద్రాలకు అరకొరగా యూరియా బస్తాలు రావడంతో యూరియా కోసం వచ్చే రైతులు ఎక్కువ కావడంతో గందర గోల పరిస్థితి నెలకొంది.ఎక్కువ భూమి ఉన్న రైతుకు నాలుగైదు మూటలు యూరియా బస్తాల అవసరమైనప్పటికీ అర బస్తా కోసం గంటల తరబడి క్యూ లైన్ లో ఉండ వలసి వస్తోందని ఆయనప్పటికీ అందుతుందో లేదో తెలియని పరిస్థితి నెలకొనడంతో కర్షకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటి కైనా ఈప్రాంతం ప్రజాప్రతినిధులు స్పందించి రైతులకు అవసరమైన యూరియాను పూర్తి స్థాయిలో సర ఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## రమేష్ సేవలు అభినందనీయం : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**సీతానగరం/పార్వతీపురం, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా పనిచేసిన లోచర్ల రమేష్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కొనియాడారు. ఉప సంచాలకులుగా పదోన్నతిని పొంది బదిలీపై గుంటూరుకు వెళుతున్న రమేష్ కు బుధవారం కలెక్టర్ ఆయన ఛాంబరులో దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయులను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికపుడు సమాచారాన్ని చేరవేయడంలోనూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను పాత్రికేయులకు అందించడంలో, పత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలను అధికారులకు చేరవేసి, వారి నుండి స్పందన తీసుకోవడంలో మంచి పనితీరును కనబరచారని అన్నారు. తెలుగు భాష సాహిత్యంపై మంచి పట్టు ఉందని, దాన్ని కొనసాగించాలని కోరారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూడా పదోన్నతిపై బదిలీ కాబడిన రమేష్ కు దుశ్శాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించి, కేకును కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్ఎ ఎల్.రమేష్ మాట్లాడుతూ పునర్విభజన అనంతరం జిల్లాలో పనిచేయడం సంతృప్తిని ఇచ్చిందని, ఒక శాఖకు మంచి పేరు రావాలంటే దిగువస్థాయి సిబ్బంది నుంచి అధికారి వరకు సమష్టి కృషితోనే సాధ్యమని అన్నారు. అటువంటి అదికారులు, సిబ్బంది ఇక్కడ ఉన్నారని, వారందించిన సహకారంతోనే సేవలు అందించగలిగానని పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లో సిబ్బంది సేవలు మరువలేనివని, ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా సేవలు అందించాలని సిబ్బందికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.బాలమాన్ సింగ్, సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ యం.గజపతిరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జి.వి.రవికుమార్, సహాయ సమాచార ఇంజినీర్ సిహెచ్.శ్రీనివాస రావు, జూనియర్ సహాయకులు ఎన్.సుజాత, టైపిస్ట్ రాధారాణి సాహు, లక్ష్మణ్, నిర్మల కుమారి, గౌరీశ్వరి, లీలవేణి, మోహిని, షరీఫ్, ప్రవీణ్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎరువులను సక్రమంగా వినియోగించుకోవాలి

**- దవ జీవామృతం రైతులు అవగాహన పెంచుకోవాలి**
**- తాసిల్దార్ శేఖరం, డేప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 10 (మేజర్ న్యూస్) :** రైతులు ఎరువులను కాలానుక్రమంగా సక్రమంగా వినియోగించుకోవాలని తాసిల్దార్ ఎన్.శేఖరం, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావులు తెలిపారు. బుధవారం గుమ్మలక్ష్మీపురం మండలం, ఇరిడి పంచాయితీలో ఎరువులు పంపిణీపై తహశీల్దారు శేఖర్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి శంకర రావుల పర్యవేక్షణలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ... ఎరువులు ఎక్కువగా వాడకుండా సమయానుకూలంగా వాడుకోవాలని అన్నారు. ఎరువులు ఎక్కువగా వాడుకోవడం వల్ల పంట దిగుబడి వస్తుందేమో అని అనుకుంటున్నారని ఇది ఎంత మాత్రం నిజం కాదని అన్నారు. ఎక్కువగా విలువలు వాడటం వలన ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ఇబ్బందులు కొలువుతాయని అన్నారు. అనంతరం ద్రవ జీవ అమృతంపై ప్రజలకు శిక్షణను అందించారు. నేచురల్గా తయారు చేసుకునే ద్రవ జవాబులతాన్ని వాడుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మూడవ విడత గ్రామాల్లో భూముల రీసర్వే ప్రారంభించాలి

**- మన్యం జిల్లా సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణరావు**
**- మండల సర్వేయర్ ఎం.వెంకటరమణ తదితరులు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** మూడవ విడత భూముల రీసర్వే కార్యక్రమానికి సంబంధించిన గ్రామాల్లో తక్షణమే రీసర్వేను ప్రారంభించాలని పార్వతీపురం మన్యం జిల్లా సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పూజారి లక్ష్మణరావు అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయం లో బుధవారం సర్వే శాఖ అధికారు లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణరావు సంబంధిత సర్వే సిబ్బందికి రీసర్వేపై తగు సూచనలు సలహాలను అందజేశారు.అనంత రం ఆయన మాట్లాడుతూ గరుగు బిల్లి మండలానికి సంబంధించి పెద్దూరు పంచాయతీ పరిధిలోని శివరాంపురం, కొత్తపల్లి, గరుగుబిల్లి, తోటపల్లి, గ్రామాల్లో రీసర్వే కార్యక్రమంను ప్రారంభించడం జరుగుతుం దన్నారు.ప్రస్తుతం రీ సర్వే చేయ నున్న గ్రామాలలో ప్రభుత్వ భూము లను గుర్తించడంతో పాటు గ్రామ హద్దులను ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.ఈసమావే శంలో మండల సర్వేయర్ ఎం.వెంకటరమణ, రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ మారుతీరావు,సచివాలయం సర్వేయర్లు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం రికార్డులు అప్డేట్గా ఉంచాలి : ఉపాధి హామీ పథకం ఏపీడి గుంట్రెడ్డి శ్రీహరిరావు వెల్లడి





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన రికార్డులను సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకులు అప్డేట్ గా ఉంచా లని పార్వతీపురం మన్యం జిల్లా డుమా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ గుంట్రెడ్డి శ్రీహరిరావు వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో బుధవారం ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రికార్డులు నిర్వహణకు సంబంధించి సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకులకు తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంత రం ఏపీడి శ్రీహరిరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీలలో చేపడుతున్న పలు పనులకు సంబంధించిన రికార్డులు మరియు జాబ్ కార్డులను అప్డేట్ గా ఉంచాలని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీల పరిధి లో చెరువు గట్లుపై పలు రకాల మొక్కలు వేయడం జరిగిందన్నారు. మొక్కలు పాడవకుండా ఉండేలా క్షేత్ర సహాయకులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు.అదే విధంగా ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలను వేయా లని తెలియజేశారు.ఈ సమావేశం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల ఉపా ధి హామీ పథకం ఏపీవో మామిడి ఈశ్వరమ్మ, జేఈ డి.తేజేశ్వరరావు, సాంకేతిక సహాయకులు కొట్నాన నిర్మల, మర్రాపు భూలక్ష్మి, ఎం.ఉమ, మరిశర్ల హరికృష్ణ, క్షేత్ర సహాయ కులు నల్ల సూర్యనారాయణ, అల్లు అశోక్ కుమార్, గాడి వెంకటనాయుడు, మర్రాపు శంకర్రావు, బలగ మల్లేశ్వరరావు, నగిరెడ్డి ఆదినారాయణ, మండల ఫకీరునాయుడు, బొద్దాన శంకరరావు, అల్లు రాంప్రసాద్, ఏగిరెడ్డి పోలినా యుడు, సివ్వాల సత్యనారాయణ, జె శ్రీను, బొత్స ఉమ,ఎస్ నాగమణి, గుంట్రెడ్డి కళ్యాణి, తెర్లి చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# దోమలపై ఆయిల్ బాల్స్ తో దండయాత్ర..

**- దోమ లార్వాలకు ఆయిల్ బాల్స్ తో చెక్**

**- డాక్టర్ నల్లి రవికుమార్ ఆరోగ్య విస్తరణ అధికారి**

**పోలాకి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాల నేపథ్యంలో మురికిగుంటల్లో, నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వివిధ గ్రామాల్లో డాక్టర్ నల్లి రవికుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి, సూక్ష్మజీవ శాస్త్ర నిపుణులు, మలేరియా మరియు ఇతర మానవ వ్యాధుల పరిశోధకులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు విభాగం వారు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. డెంగ్యూ నిరోధక చర్యల్లో భాగంగా దోమలపై యుద్ధం ప్రకటించారు. ఈ సందర్భంగా దోమలను తరిమికొట్టేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంలో భాగంగా కొత్తగా ఆయిల్ బాల్ పోలాకి మండలంలో తొలిసారిగా ప్రయోగాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లి రవికుమార్ మాట్లాడుతూ మన పరిసరాలలో దోమలు పెరగడం వల్ల డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, జికా వైరస్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని దోమల పెరుగుదల ప్రధాన కారణం నిల్వ నీటిలో పుట్టే దోమల లార్వాలు. వీటిని నివారించడం ద్వారా దోమల సంఖ్యను తగ్గించవచ్చు. ఈ సమస్యకు ఒక కొత్త పరిష్కారం ఆయిల్ బాల్స్.ఆయిల్ బాల్స్ అనేవి ప్రత్యేక నూనెలు మరియు సహజ పదార్థాలు, మరియు కీటకనాశక పదార్థాలతో తయారుచేయబడిన చిన్న గోళాకార బంతులు. వీటిని నీటి నిల్వలు, డ్రైనేజీలు, ట్యాంకులు, మరియు ఇతర మురికి నీటి ప్రాంతాలలో జల్లడం ద్వారా దోమల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చునీ అన్నారు.ఆయిల్ బాల్స్ ద్వారా చెరువు నీటిపై ఆయిల్ తట్టపరచుకొని ఒక ఫిలమెంట్ల వంటి పొర లా ఏర్పడి దోమ శ్వాస ప్రక్రియకు అంతరాయం ఏర్పడి, తద్వారా లార్వా అభివృద్ధి పూర్తిగా



నిలిచిపోతుందనీ అన్నారు. ముందుగా గోనెసంచలు లేదా కాటన్ గుడ్డలను ఒక నిర్మిత పరిమాణంలో కత్తిరించి ఒక పెద్ద చేతిగుడ్డ సైజ్ లో ముక్కలు చేసి దానిలో రంపపు పుట్టును వేసి బంతిలాగ తయారు చేసి దాన్ని ముడి వేసి బంతిని మస్కిటో లార్వాసీడల్ ఆయిల్ ( ఏం ఎల్ ఓ) లేదా వేస్ట్ ఆయిల్ మరియు కొబ్బరినూనె కలిపి తయారుచేసిన నూనెలో 24 గంటల పాటు డ్రమ్ములో ఉంచి బంతులను నానబెట్టిన తర్వాత ఆ బాల్స్ ని తీసి కుంటల్లో చెరువులు వేయడం జరుగుతుంది. నీటి మీద ఒక పలుచటి, నిరంతరమైన, కొన్ని గంటలపాటు స్థిరంగా ఉండే ఆయిల్ ఫిల్మ్ ఏర్పడుతుంది.ఈ ఫిల్మ్ నీటిలో ఆక్సిజన్ ప్రవేశాన్ని అడ్డుకుంటుంది.శ్వాస తీసుకోవడానికి నీటి పైకి వచ్చే దోమల లార్వాకు ఆక్సిజన్ అందక చనిపోతుంది.ఇది లార్వాను ఊపిరాడనివ్వకుండా సపోకేషన్ చేసి చంపేస్తుంది. జాగ్రత్తలుగా తాగునీటిలోవాడకూడదు.పర్యావరణ నిపుణుల సూచనలతో మాత్రమే సరస్సులు, చెరువులలో వాడాలనీ వాడిన బాల్స్‌ను సురక్షితంగా పారవేయాలనీ డా నల్లి. రవికుమార్ అన్నారు.

# ఆర్జీయూకేటీలో బాబాజీ సుష్మున్న క్రియా యోగా



**ఎచ్చెర్ల, సెప్టెంబర్ 10 మేజర్‌న్యూస్:** ప్రస్తుత యాంత్రిక జీవనంలో విద్యార్థులకు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించే లక్ష్యంతో రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) శ్రీకాకుళం ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ధ్యాన కార్యక్రమం ఘనంగా జరిగింది. విశ్వ విద్యాలయం యోగ విభాగం ఆధ్వర్యంలో, బాబాజీ సుష్మున్న క్రియా యోగ ఫౌండేషన్, విశాఖపట్నం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధ్యాన శిబిరంలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం నుంచి నాలుగో సంవత్సరం వరకు ఉన్న విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. బాబాజీ సుష్మున్న క్రియా యోగా ఫౌండేషన్ నుంచి వచ్చిన ఎన్. శిరీష విద్యార్థులకు ధ్యాన ప్రక్రియలో మెలకువలను నేర్పించి, వారితో ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని, వారిలో సానుకూల దృక్పథం పెంపొందుతుందని విశ్వవిద్యాలయం సంచాలకులు ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ తెలిపారు. ఇమేజ్ ఇన్నోవేటివ్ సాఫ్ట్వేర్ సంస్థ తమ క్యాంపస్ ప్లేస్మెంట్లలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పరిపాలన అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ హెచ్.ఎస్.వి. ప్రసాద్, ఈఐఏఐ కోఆర్డినేటర్ ఎస్. సతీష్, యోగ విభాగాధిపతి డాక్టర్ జి. ఈశ్వర రావు, యోగ శిక్షకురాలు కె. అర్చన తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంచేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

**చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీంఆధ్వర్యంలో**

# మెగా హెల్త్ క్యాంప్..

**శ్రీకాకుళం సెప్టెంబర్ 10 మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం మండలం పెద్ద గనగలవానిపేట గ్రామంలో బుధవారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం వారి ఆధ్వర్యంలో ఏపీ సాక్స్ సహకారంతో జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సలహా మేరకు పెద్ద గనగలవానిపేట గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది, డాక్టర్ కోటి జనరల్ డాక్టర్ సౌజన్యంతో పెద్ద గనగలవానిపేట సర్పంచ్ రామారావు, ఎంపీటీసీ అమ్మాజీ,సెక్రటరీ రమణ, సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్స్ అంగన్వాడీ సిబ్బంది సమక్షంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం సేవలు వివరిస్తూ జోనల్ సూపర్వైజర్ పి.సుధాకర్ హెచ్ఐవి ఎయిడ్స్, రక్త పరీక్షల గురించి వివరించడం జరిగింది . అదేవిధంగా ఐఇసి ఆక్టివిటీ అవగాహన కల్పించడం జరిగింది ఈ




కార్యక్రమంలో సుమారుగా 110 మంది హాజరు కాగా దానిలో 48 మందికి హెచ్ఐవి రక్త పరీక్షలు చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ లింక్ వర్కర్ రెడ్డి శారద, ఆశ కార్యకర్త, అంగన్వాడి, సచివాలయ సిబ్బంది యూత్

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ఐ సి డి ఎస్ పి ఓ శోభారాణి**



**నరసన్నపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్క బాలిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐ సి డి ఎస్ పి ఓ శోభారాణి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సంకల్ప అవగాహన కార్యక్రమంలో బుధవారం ఆమె పాల్గొన్నారు. బాలికలకు చట్టాలపై అవగాహన లేకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని శోభారాణి తెలిపారు. ఆడపిల్లలకు అవగాహన లేని సమయములో బాల్యవివాహాలు కూడా జరుగుతున్నాయని వాటిని అరికట్టించే ప్రక్రియ అందరూ పై ఉందని ఆమె తెలిపారు. ఇప్పటికే చాలా చోట్ల సైబర్ నేరాలు, బాల్య వివాహాలు మానవ అక్రమ రవాణా క్యూ ఆర్ కోడ్ ఫోక్స చట్టాలు పై అవగాహన కలిగా ఉండాలనీ అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం బాలికల శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంకల్పంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాలికలు అన్నిటిలోకి దూరంగా ఉండి చదువులపై ఆసక్తి చూపాలని ఐ సి డి ఎస్, పి. ఓ శోభారాణి తెలిపారు. సూపర్వైజర్ రమణమ్మ ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు బాలికలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ కృషి..




**జలుమూరు, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** ఏపీటీఎఫ్ 1938 సభ్యత్వ నమోదు కార్యక్రమం జలుమూరు మండలం లోని అల్లాడ శ్రీముఖలింగం, అచ్యుతాపురం, ఎలమంచిలి ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ఏపీటీఎఫ్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా సంఘ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు చింతాడ దిలీప్ జిల్లా గౌరవ అధ్యక్షులు టెంక చలపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు బి రవి, మండల ప్రధాన కార్యదర్శి టి లక్ష్మణరావు నరసన్నపేట మండల కార్యదర్శి బి. కేశవరావులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కిల్లి జగన్నయకులు



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మండలంకు చెందిన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కిల్లి జగన్నయకులు (గోవింద్) రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** చోడపల్లి సచివాలయం రామన్నపాలెం గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభ డ్వాక్రా మీటింగులో అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోడపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది ద్వారా ఈ కాలంలో అందర్నీ భయాందోళనకు గురి చేస్తూ ఆరోగ్య వ్యవస్థలో మహమ్మారిగా ఉన్న క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాము ఈ కార్యక్రమంలో క్యాన్సర్ కు సంబంధించిన విషయాలు అనగా సంక్రమించే విధాలు వాటి లక్షణాలు వచ్చే ప్రమాదాలు తీసుకోవలసిన జాగ్రత్తలు వాటితోపాటు రొమ్ము క్యాన్సరు తనంతట వాళ్ళు ఎలా పరీక్షించుకోవాలి గర్భం ద్వారా క్యాన్సరు నోటి క్యాన్సరు ఎలా పరీక్షించాలి వాటికి సంబంధించిన వ్యాక్సిన్ గురించి క్లుప్తంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు అచ్యుతాపురం వైద్యాధికారులు డాక్టర్ లిఖిత డాక్టర్ శ్రావ్యా సిహెచ్ఓ జి భవాని ఏఎన్ఎం కరుణ ఆశా కార్యకర్త సరోజినీ డ్వాక్రా రమణమ్మ డ్వాక్రా మహిళలు అంగన్వాడి టీచర్ పద్మావతి వార్డు మెంబర్స్ గ్రామంలోని మహిళలు మరియు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహనకు మీకు తెలుసా కార్యక్రమం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** సమగ్ర ఐ ఈ సి ప్రచార కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో" "మీకు తెలుసా" అనే కార్యక్రమాన్ని తేది 12ఆగష్టు 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరుకు నిర్వహించడం జరుగుచున్నది దానిలో భాగంగా బుధవారం10-09-2025 తేదీన లింక్ వర్కర్ యం సరస్వతి అచ్యుతాపురం మండలం రామన్నపాలెం గ్రామం లో విధ్యార్ధులతో ర్యాలీ మరియు మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్, టి బి, సుఖ వ్యాధులు,2017 యాక్ట్ మరియు 1097 హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కార్యక్రమం,ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాలు లక్ష్మీ మాట్లాడుతూ మాదక ద్రావ్యాల వాడకం వలన కలిగే నష్టాలు గురించి వివరించారు .హెచ్ ఐ వి వ్యాప్తి నివారణ చర్యలు గురించి ఉపాధ్యాయులు విద్యార్థుల నినాదాలు చేసారు. పఠశాల సిబ్బంది రామారావు , అర్జున్ రావు , నాగామని రేణుక లింక్ వర్కర్ యం సరస్వతి ,కే జ్యోతి పాల్గొనడం జరిగింది.

## వైయస్ జగన్‌ను కలిసిన చల్లా నాయుడు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్:** వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మండల వైయస్సార్ సిపి ఉపాధ్యక్షులు చల్లా నాయుడు బుధవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వైయస్ జగన్ ను కలిసిన నాయుడును ఆయన ఆప్యాయంగా పలకరించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయుడు వివరించిన సమస్యలపై వైసిపి అధినేత వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించినట్లు నాయుడు ఈ సందర్భంగా స్థానిక విలేకరులకు తెలిపారు.

## శ్రీ గంగాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళములు



**మునగపాక, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి, మంగళవరపుపేట, సరిహద్దులలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ గంగాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం నిర్మాణం నకు బుధవారం విరాళములు అందజే శారు, ఎల్లపు సూర్యనారాయణ లక్ష్మీ జ్ఞాపకార్థం కుమారుడు ఎల్లపు నాగ శ్రీనివాస్ అప్పారావు నూకలక్ష్మి 50,116, ఎల్లపు వీరయ్య కుమారుడు ఎల్లపు నాగేశ్వరరావు భారతిదేవి, కుమారులు ప్రమోద్ సాయి,మాధురి =50,116, ఎల్లపు సంజీవరావు నాగమణి దంపతులు 50,000, వెంకట సూరి అప్పారావు, వరలక్ష్మీ దంపతులు=25,000/రూపాయలు విరాళములు అందజేశారు, అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఇంకా ఎవరైనా విరాళములు ఇవ్వదలిస్తే కమిటీ సభ్యులకు సంప్రదించవలసిందిగా తెలిపారు.

## మాజీ సీఎం వైయస్ జగన్‌ని కలిసిన బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాదగాపూర్వకంగా రాష్ట్ర వైసీపీ కార్యదర్శి, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ కలిశారు, ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గంలో, అరకు పార్లమెంట్ పరిధిలో బాబు సురిటి మోసం గారంటీ, కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత, రైతులకు ఎరువులు కొరత, సెజ్ కంపెనీల్లో వరుస అగ్ని ప్రమాదాలు, తదితర అంశాలపై సుదీర్ఘంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తో బొడ్డేడ ప్రసాద్ మాట్లాడారు, వైయస్సార్ పార్టీపై ప్రజలు సానుకూలంగా ఉన్నారని తెలిపారు.

## గండి ముత్యాల నాయుడు స్థలం కబ్జా ??



**సబ్బవరం, సెప్టెంబర్ 10, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం అమృతపురం గ్రామం సర్వేనెంబర్ 305/10 ,120 చ"గా"స్థలం గండి ముత్యాల నాయుడు 26-9-2003లో కొనుగోలు చేశారు. అప్పటినుండి ఆ స్థలం ఖాళీగా ఉన్నది. అదే గ్రామానికి చెందిన కొంతమంది ఆ స్థలాన్ని కబ్జా చేయాలని . కొంతమంది వ్యక్తులతో గండి ముత్యాల నాయుడుతో గొడవ జరిగింది. ఆ స్థలాన్ని కబ్జా చేసిన వారితో నా స్థాలంలోకి మీరు ఎందుకు వచ్చారు అని వారిని అడగగా నామీదకి దౌర్జన్యంగా రావడంతో నాకు వారికి ఘర్షణ జరిగిందని గండి ముత్యాల నాయుడు చెప్పడం జరిగింది. గండి ముత్యాల నాయుడు అనే నేను సబ్బవరం విలేకరులకు ప్రెస్ మీట్ పెట్టి ఆ స్థలంలో నాకు డాక్యుమెంట్లు ఉన్నవని విలేకరులకు చూపించి నా స్థలం ఖాళీగా ఉన్నదని వారిని తీసుకుని వెళ్లి చూపించడం జరిగింది.

## ములకలాపల్లిలో రైతులకు యూరియా పంపిణీ



**దేవరాపల్లి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలోని ములకలాపల్లి గ్రామంలో కోపరేటివ్ బ్యాంకు సొసైటీలో బుధవారం యూరియా పంపిణీ జరిగింది. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో మండల మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు సహకారంతో సొసైటీ చైర్మన్ చామంతుల సన్యాసిరావు, డైరెక్టర్లు బొకం సోమేశ్వరరావు, రొంగలి గోవిందరావు చేతుల మీదగా రైతులకు యూరియా అందజేశారు. ఈ కార్యక్రమంలో చామంతుల వెంకన్న దొర, సంజీవరావు , అచ్చంనాయుడు ,ముత్యాలరావు , ప్రసాదు, ఈశ్వరరావు, వెంకట్రావు, బ్యాంకు సీఈఓ మజ్జి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# చదువును మళ్ళీ కొనసాగించడానికి అంది వచ్చిన చక్కటి సదావకాశం

**- ఏపీ ఓపెన్ స్కూల్ ద్వారా నేరుగా పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలు - ఈ నెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి - దూర విద్యా విధానం ద్వారా నేరుగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని ఆసక్తి ఉన్న వారంతా సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా దూర విద్యా విధానంలో నేరుగా 10 వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని ఆసక్తి నువ్వు వారంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు కోరారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏ పీ ఓపెన్ స్కూల్ 2025-26 విద్యా సంవత్సరంలో చేరాలని అనుకునే వారు సాధారణ అపరాధ రుసుముతో ఈ నెల 15 వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా, ఏఐ కేంద్రాలు, కేంద్రాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలు, కళాశాలల ద్వారా వెంటనే నమోదు కావాలని ఆయన కోరారు. నమోదు కావడానికి గడువు మరో ఐదు రోజులు మాత్రమే మిగిలి ఉందన్నారు. పలు కారణాలతో విద్యకు దూరమై మరలా చదువు ను కొనసాగించాలనుకునే వారికి ఇదో చక్కని అవకాశం అన్నారు. 14 ఏళ్లు నిండిన వారంతా సంబంధిత కేంద్రాల ద్వారా నేరుగా పదవ తరగతిలో చేరి, సెలవు దినాల్లో శిక్షణ పొంది, పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావచ్చున్నారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించి, కళాశాలల్లో చేరకుండా ఉండిపోయిన, చేరి మధ్యలో మానివేసిన వారు ఇప్పుడు నేరుగా ఆసక్తి ఉన్న సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ కోర్సులో చేర వచ్చున్నారు. మీకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకొని, సెలవు దినాల్లో తరగతులకు హాజరై, సంబంధిత సబ్జెక్టులను నేర్చుకోవచ్చు అన్నారు. అర్హులైన వారు ఆన్లైన్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో నేరుగా చేరవచ్చున్నారు. కోర్సుల్లో చేరిన వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, సులభతరమైన స్వీయ అభ్యసన సామాగ్రిని అభ్యాసకుల ఇంటికే నేరుగా పంపించడం జరుగుతుందన్నారు. జ్ఞాన ధార యూ ట్యూబ్ ఛానల్ మరియు ఓపెన్ స్కూల్ వెబ్సైట్ ల ద్వారా సంబంధిత సబ్జెక్టుల పాఠ్యాంశాలు, పరీక్షల విధి విధానాలు, నమూనా ప్రశ్న పత్రాలు తదితర పూర్తి సమాచారం తెలుసుకో వచ్చున్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే సంబంధిత కేంద్రాలను సంప్రదించాలన్నారు. 14 సంవత్సరాల నిండి చదవ గలిగిన మరియు రాయగలిగిన, మధ్యలో బడి మాని వేసిన విద్యార్థులు నేరుగా 10 వ తరగతిలో చేరే వారికి ఇదో సువర్ణ అవకాశమన్నారు.

### ఎస్ఎంసి ఎన్నికలు జరగని పాఠశాలలో
# నిధులు ఉపసంహరణకు వీలు కల్పించండి



**ఆమదాలవలస, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరగని పాఠశాలల్లో నిధులు ఉపసంహరణకు వీలు కల్పించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ అన్నారు. ఆమదాలవలస మండలంలో సమస్యల సేకరణ సభ్యత్వ నమోదులో భాగంగా బుధవారం అక్కులపేట, శ్రీనివాసచార్యులపేట, బొబ్బిలిపేట, కొల్లివలస, చిట్టివలస, దన్నానపేట, తురకపేట,దివంజీపేట, జొన్నవలస పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కులపేట నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 2024 సంవత్సరం ఆగస్టు 9వ తేదీన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరిగాయని, అందులో వివిధ కారణాల రీత్యా ఎన్నికలు జరగని పాఠశాలలలో రెండో విడత మరోసారి మూడో విడత మరోసారి ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ ఇచ్చారు, కానీ ఇప్పటికీ కోరం లేక ఇతరత్రా కారణాల రీత్యా జిల్లాలో ఆరు పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరగలేదు. ఈ ఆరు పాఠశాలలో పాఠశాల పిఎఫ్ ఎంఎస్ ఖాతాలో జమవుతున్న నిధులను చైర్మన్ ఎన్నిక లేకపోవడం వల్ల ఉపసంహరణ చేసే వీలు లేకపోవడం వలన ఆయా పాఠశాలలో అభివృద్ధి కుంటుపడుతుంది అన్నారు. ఆయా పాఠశాలల్లో మెగా పేరెంటు సమావేశాలు జాతీయ పండుగల నిర్వహణ డైలీ మెయింటెనెన్సు హెడ్మాస్టర్లు చేతి డబ్బులే పెట్టవలసి వస్తుందని తెలిపారు. గతంలో ఇటువంటి పాఠశాలల్లో నిధులు ఉపసంహరణకు మండల విద్యాశాఖ అధికారి సంయుక్త ఖాతాతో నిధులు డ్రాకు అవకాశం ఉండేదని ఇప్పు డు ఇటువంటి అవకాశం లేకపోవడం వల్ల గత విద్యా సంవ త్సరం నిధులు వెనక్కి వెళ్ళిపోతాయని అన్నారు. ఈ విద్యా సంవ త్సరంలో కూడా నిధులు తీయలేక పోతున్నారని, ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లు జిల్లా ప్రాజెక్ట్ అధికారికి ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేకపోయిందని ఆవేదన చెందారు. ఈ విషయంలో కలెక్టర్ స్పందించి తక్షణమే ఆయా పాఠశాలల నిధులు ఉపసంహరణకు మార్గం సుగమం చేయాలని అధికారులను కోరారు. సమావేశంలో మండల అధ్యక్షులు బి. రమేష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు డి.జయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏడు రకాల రికార్డులు సిద్ధం చేయండి



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలో త్వరలో సామాజిక తనిఖీలు నిర్వహించనున్నారని, అవసరమైన రికార్డులు సిద్ధం చేయాలని టెక్కలి ఏపిడి శైలజ అన్నారు. బుధవారం మెలియాపుట్టి ఉపాధి కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేసిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి ప్రతీ గ్రామ పంచాయితీలో 7రకాల రికార్డులు, జాబ్ కార్డులు, పనులవద్ద సూచికలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా హార్టికల్చర్, ఎవెన్యూ, ఇన్స్టిట్యూట్, బ్లాక్ ప్లాంటేషన్ ఇతర ప్రాజెక్ట్ ద్వారా నాటిన మొక్కల సంరక్షణ సరిగ్గా ఉండేలా చూడాలని, వాటికి వాచ్ అండ్ వార్డ్ బిల్లులు చెల్లించాలని అన్నారు. ద్వామా పిడి ఆదేశించిన ప్రాప్తికి లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ తెంబూరు రవి, ఇసి ఆదినారాయణ రెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి గోవిందరావుకు పరామర్శ..



**నరసన్నపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం దేశవాని పేటలో ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయాలు పాలై కాలికి ఆపరేషన్ జరిగిన రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి ముద్దాడ గోవిందరావును, ముద్దాడ రామమూర్తిని పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన రామదాస్ ,యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. ఈ పరామర్శలు ఎంపీపీ ఆరంగి మురళీధర్, జడ్పిటిసి చింతు రామారావు, రాష్ట్ర పొందర కూరకుల కార్పొరేషన్ విభాగ అధ్యక్షులు రాజపు అప్పన్న , జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కె. సిహెచ్. గుప్తా, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గుండ హరీష్, తంగుడు జోగారావు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బాది ఈశ్వరరావు సర్పంచ్ కనపల శేఖర్ రావు ఎంపిటిసి పాగోటి భరత్, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు , మెండ మెండయ్య , రావాడ మోహన్ , చింతు చిన్నపన్న , చింతు నరసింహులు , ఇట్రాజు రాజారావు , మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్ , కనపల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### ఐతంలో ఇగ్నైటీ హ్యాకథాన్
# రెండు రోజుల వర్క్ షాప్




**టెక్కలి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** సమీపంలోని ఐతం కళాశాలలోని ఐ.టి విద్యార్థులకు జెంట్రో బైట్ సొల్యూషన్స్, హైదరాబాద్ సంస్థ సహకారం తో రెండు దినాలు వర్క్‌షాప్,మరియు ఒక దినము హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఎ ఎస్ శ్రీనివాస్ రావు.బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పరిశ్రమ నిపుణుల నుండి మార్గదర త్వం,రియల్ టైమ్ ప్రాజెక్ట్ డెవలప్ మెంట్ కు ఉపయోగ పడే శిక్షణలు ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ఐ ఐ సి డీన్ జి సతీష్ తో పాటు,కన్వీనర్ గా ఐ టి విభాగం హెడ్ డాక్టర్.బి రమేష్ నాయుడు, కో కన్వీనర్ గా టి సాయిసతీశ్వర రెడ్డి.కోఆర్డినేటర్ గా డా.పి.సుధీర్ కుమార్,పి. ప్రశాంతి.లు సాంకేతిక శిక్షకులు,నిపుణులైన ఫెసిలిటేటర్లు. సాయి మణికంఠ, జెంట్రోబైట్‌లో వ్యవస్థాపకుడు.చరణ్ ధావిలేశ్వరపు.టెక్నికల్ లీడ్ ట్రైనర్లు గా ఉంటారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఐ టి విభాగము అధ్యాపకుల బృందానికి, డైరెక్టర్ వి వి నాగేశ్వరరావు అభినందించారు. ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధులపై గ్రామసభ సారవకోట ,సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్: అంగూరు పంచాయితీ పరిధిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 66,78,400వినియోగించినట్లు డిఆర్పి డి దేవరాజు గ్రామసభలో వెల్లడించారు ఈ నిధులు తోచేసినపనులపై క్షేత్రస్థాయిలో గత కొద్ది రోజులు నుండి సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు నిర్వహించారు ఈ గ్రామ సభకు సర్పంచ్ చీడి వెంకటరమణ పంచాయతీ కార్యదర్శి టి జ్యోతి ఎస్ ఆర్ పి సూర్యనారాయణ ప్రజలు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు సత్కారం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** ఉద్యోగులు తమ సేవలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందిస్తే మంచి గౌరవం లభిస్తుందని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామ సచివాలయంలో ఇటీవల బదిలీ అయిన ఉద్యోగులకు బుధవారం సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉద్యోగులకు ఉన్నత గుర్తింపు ఉందని, అటువంటి గుర్తింపును సేవ చేసేందుకు ఉపయోగించాలని తెలిపారు. ఉద్యోగులు నిష్పక్షపాతంగా తమ ఉద్యోగరీత్యా ప్రజలకు సక్రమంగా సేవలు అందజేయాలన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. సచివాలయం పరిధిలో ఉత్తమ సేవలు అందజేయడంతో వారిని అభినందించారు.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణ విజయం పట్ల హర్షం
### టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు: జర్జాన రాంజీ



**టెక్కలి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్‌డీఏ అభ్యర్థి, బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఉత్కంఠభరితమైన ఎన్నికల్లో ఆయన ప్రతిపక్ష ఇండియా కూటమి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ విజయంతో దేశ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాధాకృష్ణన్ గెలుపు పట్ల టెక్కలి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు సహా పలువురు హర్షం వ్యక్తం చేశారు. సీపీ రాధాకృష్ణన్ అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా న తన పదవిని అద్భుతంగా నిర్వహిస్తారు. ఆయనకున్న అపార అనుభవం, నాయకత్వ పటిమ దేశ ప్రగతికి ఎంతగానో తోడ్పడతాయి అని మండల అధ్యక్షులు జర్జాన రాంజీ పేర్కొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



**టెక్కలి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలోని రాధా వల్లభాపురం గ్రామపంచాయతీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత 8 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలు టి మీనాక్షి అనేక సేవలు విద్యార్థులకు అందించారు. అయితే ఆమె ఇటీవల బదిలీపై వెళ్లడంతో స్థానిక గ్రామస్తులు, విద్యార్థులు దిగులు చెందారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ తమ సేవలను ఈ గ్రామం ఎప్పుడూ ఉంటుందని, విద్యార్థులను ఒక క్రమశిక్షణ బాటలో నడిపిస్తూ ఎన్నో పాఠాలతో తమ విజ్ఞానాన్ని పెంచేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. అనంతరం గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, అంగన్వాడి, వైద్య సిబ్బంది ఉపాధ్యాయురాలు నేలవేణి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి దుస్సాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జీ కోడూరు క్వారీ అనుమాతులను తక్షణమే రద్దు చేయాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు**



**నర్సీపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఆర్డిఓ దగ్గర క్వారీ రైతుల నిరసన శిబిరాన్ని సందర్శించి, రైతుల పోరాటానికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా జి కోటేశ్వరరావు మాట్లాడుతూ 50 రోజులు కావస్తున్న ఆర్డీవో మైనింగ్ అధికారులు రైతుల యొక్క న్యాయమైన డిమాండ్లు పట్ల స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. క్వారీ పరిసరాలలో సాగు చేసుకుంటున్నా దళిత రైతుల భూముల్లో క్వారీ తవ్వకాలు వల్ల జీడి మామిడి పంటలు,భూములు నాశనం అవుతున్నాయి అన్నారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నియోజవర్గంలో దళిత రైతులు సమస్యపై స్పందించకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి రైతుల సమస్యను పరిష్కారం చేసుకుంటే ఆందోళన ప్రజా ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు అడిగర్ల రాజు, బహుజన నాయకుడు బొట్టా నాగరాజు రైతులు అప్పారావు, లావరాజు, తదితరులు పాల్గొన్నారు

# రైతుల గురించి మాట్లాడే అర్హత ఉమా శంకర్ గణేష్‌కు లేదు

**: కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు**



**నర్సీపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ రైతుల కోసం మంగళవారం నిర్వహించిన నిరసనపై 24వ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు తీవ్రంగా విమర్శలు చేశారు. రైతుల గురించి మాట్లాడే అర్హత ఉమా శంకర్ గణేష్‌కి లేదని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో రైతుల వద్ద విత్తనాల కోసం ముందుగానే డబ్బులు వసూలు చేసేవారని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే హక్కు జగన్ మోహన్ రెడ్డికీ లేదని ధనిమిరెడ్డి మధు వ్యాఖ్యానించారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన మామిడి పంటను రోడ్లపై వేసి ట్రాక్టర్లతో తొక్కించిన జగన్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో యూరియా లభ్యతపై గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇప్పటికే ప్రెస్ మీట్‌లో లెక్కలతో వివరించినా, మీరు అది లేదని అంటున్నారని తెలిపారు. దమ్ముంటే, చిత్తశుద్ధి ఉంటే నిరూపించాలని మాజీ ఎమ్మెల్యే కు సవాలు విసిరారు. రైతుల కోసం చేసిన ర్యాలీలో నిజమైన రైతులు ఎవరూ కనిపించలేదని, తెల్లచొక్కాలు వేసుకున్న నాయకులు మాత్రమే ఉన్నారని ఎద్దేవా చేశారు. 2014 నుండి 2019 వరకు మీరు చెప్పిన అబద్ధపు మాటలు ప్రజలు నమ్మి మోసపోయారని, ఇప్పుడు ప్రజలు మళ్లీ నమ్మే పరిస్థితి లేదని అన్నారు. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో రైతులు ఒకే పంటతో సరిపెట్టుకునేవారని, అది కూడా వర్షపు నీరుపైనే ఆధారపడి ఉండేదని అన్నారు. ప్రస్తుతం రైతులు రెండు పంటలు పుష్కలంగా పండిస్తున్నారని, దీనికి కారణం అయ్యన్నపాత్రుడు కృషి అని వివరించారు. గతంలో తాండవ గేట్లు, రావణపల్లి గేట్లను మరమ్మత్తులు చేయకపోవడం వల్ల నీరు వృథాగా పోయేదని, అందువల్ల చివరి పంట వరకు నీరు అందకపోయేదని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు అయ్యన్నపాత్రుడు ప్రయత్నాలతో చివరి పంట వరకు నీరు అందుతున్నదని అన్నారు. రైతులను తప్పుదారి పట్టిస్తూ అబద్ధపు మాటలు, అసత్య ప్రచారాలు చేయవద్దని ఈ సందర్భంగా ధనిమిరెడ్డి మధు హెచ్చరించారు.

## డి.ఎస్.పి ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ




**నర్సీపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలలో బుధవారం డ్రగ్స్ వ్యతిరేక, పొగాకు ఉత్పత్తుల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డీఎస్పీ ఆధ్వర్యంలో రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ సారథ్యంలో సుమారు 100 మంది విద్యార్థినులతో మత్తు పదార్థాల నిర్మూలన, మరియు పొగాకు ఉత్పత్తుల నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాలయోగి గురుకుల పాఠశాల నుండి అయ్యన్న కాలనీ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ, డ్రగ్స్ వాడకం వల్ల యువకుల జీవితాలు దుర్భరమవుతున్నాయని, ఇప్పటికైనా మాదక ద్రవ్యాలకు అందరూ దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ జి ఉమామహేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి రాట మహోత్సవం



**మునగపాక, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ, అరబుపాలెం గ్రామాలలో బుధవారం శ్రీ దుర్గా దేవి రాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు, ఉమ్మలాడ గ్రామంలో శతకం పట్టు రామాలయం వద్ద విగ్రహ దాత మాజీ ఉపసర్పంచ్ స్వర్గీయ ఎంజి నాయుడు, ఆదిలక్ష్మి కుమారులు ఆనంద్, భాస్కర్ సహకారంతో ఏర్పాటు చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో శిలపరసట్టి ఆది, కాండ్రేగుల రామ అప్పారావు , మొల్లేటి శివాజీ, మొల్లేటి నారాయణరావు,రాపేటి కిరాణా వెంకట్రావు, డి ఎల్ నాయుడు, శ్యామ్,సాయి,సూర్య, సచిన్,శ్రీను,మద్దాల శివారెడ్డి,అభి, జయంత్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సుకల అప్పలనాయుడు

**నర్సీపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** స్పీకర్ నర్సీపట్నం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా సుకల అప్పలనాయుడు ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియమించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడిగా మంచి వ్యక్తిగా పార్టీ నాయకత్వ లక్షణాల కలిగిన అప్పలనాయుడును స్పీకర్ అయ్యన్నపాత్రుడు మండల పార్టీ అధ్యక్షుడుగా నియమించడంతో మండల టిడిపి నాయకులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.



ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్న పాత్రుడు నాపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షులు గా నియమించినందుకు ఆయన నమ్మకానికి ఓమ్ము చేయకుండా పార్టీ ప్రతిష్టకు అందర్నీ ఐక్యపరుస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రు కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటామని మా కుటుంబాన్ని ఎంతో ఆదరిస్తూ మమ్మల్ని గౌరవిస్తూ పార్టీ లో సంయోచితమైన స్థానం కల్పిస్తున్నందుకు స్పీకర్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అప్పలనాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇళ్ల నిర్మాణానికి పెంచిన నిధులు జమ చేయకపోవడంపై నిరసన



**అరకులోయ, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** ఇళ్ల నిర్మాణానికి పెంచిన నిధులు జమ చేయడంలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీ గిరిజన లబ్ధిదారులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ జన్మన్ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన గంగ గుడి గ్రామ లబ్ధిదారులు సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెల.చిన్నబాబు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం జన్మన్ పథకం కింద నివాస గృహాలు లేని ఆదివాసీ పేద గిరిజన కుటుంబాలకు (పి వి టి జి) ఇటీవల కాలంలో నూతన ఇల్లులు మంజూరు చేసింది.దీంతో పి వి టి జి కుటుంబాలు ఉత్సాహంతో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి నిధుల కొరత ఏర్పడడంతో అర్ధాంతరంగా ఆనిర్మాణాలను నిలిపివేశారు.ఆర్థిక స్తోమత లేని పివిటిజీలు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు అదనపు నిధులు మంజూరు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీను వేడుకున్నారు.దీంతో పివిటిజీ కుటుంబాల అభ్యర్థన మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సర్వే చేపట్టి జన్మన్ పథకం కింద మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి అదనపు నిధులు విడుదల చేసింది.కేంద్రం పెంచిన ఆనిధులు లబ్దిదారుల ఖాతాలో నేటికీ జమ కాకపోవడం పట్ల సహనం కోల్పోయిన లబ్ధిదారులు సర్పంచ్ తో కలిసి నినాదాలతో కూడిన నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెల.చిన్నబాబు మాట్లాడుతూ నిధుల లేమితో మొండి గోడలతో ఇల్లులు దర్శనమిస్తున్నాయన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తికాక పివిటిజి కుటుంబాలు తలదాచుకోవడానికి నానా అవస్థలు పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి పెంచిన నిధులు లబ్దిదారుల ఖాతాలో జమ చేయాలని సర్పంచ్ కోరారు.

సూర్య


## ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే కూన రవికుమార్




**ఆమదాలవలస, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పని చేస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం స్కిల్ డెవలప్మెంట్ సౌజన్యంతో ఉద్యోగమేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా 20 లక్షలు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అందులో భాగంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వివరించారు. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులను ట్రైనింగ్ ఇచ్చి వారికి మంచి భవిష్యత్తు అందించడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని యువతకి వివరించారు. రానున్న రెండేళ్లలో విశాఖ నగరానికి అనేక ఐటి కంపెనీలు వస్తాయని, నిరుద్యోగులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని వివరించారు. విశాఖ నగరానికి టాటా కంపెనీ మంత్రి నారా లోకేష్ కృషితో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని తెలిపారు. గత వైకాపా పాలనలో విశాఖ రాజధాని ప్రకటించడం తప్ప ఎటువంటి కంపెనీలు విశాఖకు తీసుకువచ్చే ప్రయత్నం చేయలేదని తెలిపారు. అక్కడ ఉన్న వైకాపా నాయకులు కూడా విశాఖ అభివృద్ధికి ఏనాడు దృష్టి పెట్టలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ విశాఖ పై ప్రధానంగా దృష్టి సారించారని విశాఖను ఐటీ కి కేరాఫ్ అడ్రస్ గా మార్చారని పలుమార్లు టాటా కంపెనీ ప్రతినిధులతో సమావేశమై వారిని విశాఖలో పరిశ్రమలు పెట్టే విధంగా కృషి చేస్తున్నారని వివరించారు. ఉభయ గోదావరి జిల్లాలను నుండి పెద్ద ఎత్తున యువత హైదరాబాద్, బెంగళూరు వెళ్లి అక్కడ కంపెనీలలో ఉపాధి పొందుతున్నారని నేడు ఐటి కంపెనీలు విశాఖకు వస్తే ఇక్కడ ఉద్యోగ%శీ% చేసుకుంటూ కుటుంబాలతో కలిసి ఉండవచ్చని ఆనందం యువత హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. విశాఖ కేంద్రంగా మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందదాయకమని, ఆయన రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇతర దేశాల నుండి పరిశ్రమలను మన రాష్ట్రానికి రప్పించి నిరుద్యోగ సమస్య లేకుండా చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. ప్రజలందరి సహకారంతో ఆమదాలవలసను పరిశ్రమల హబ్ గా తయారు చేస్తానని తెలిపారు. ఇప్పటికే థర్మల్ క్రిటికల్ ప్లాంట్ బూర్జలో నెలకొల్పుతుంటే కూటమి ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందని వైకాపా నాయకులు ఆ థర్మల్ ప్లాంట్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తారని తెలిపారు. అనంతరం ఇంటర్వ్యూ లో ఎంపికైన 350 మంది ఉద్యోగులకు ఎంపిక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టీడీపీ నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, కూన ఆంజనేయులు, కూన అప్పలనాయుడు, ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు వాడకంపై రైతులకు అవగాహన కల్పించండి



**సారవకోట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** వ్యవసాయం కోసం ఎరువులు వాడకం కోసం ఎంత మోతాదు ఎకరంకు వాడాలి ఏ పద్ధతిలో వాడాలి ఎన్ని విడతలుగా వాడాలి ఈ రసాయన ఎరువులు వలన మనుషుల ఆరోగ్యం పరంగా నష్టాల గురించి నేల సారవంతం పోయి కలుషిత ఆహారం కలుషిత నీరు పీల్చే గాలిఅనే విషయాలపై గ్రామాల్లోకి వెళ్లి రైతులకు అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి ఎం లోకనాథం అంగూరు సచివాలయం సిబ్బంది తో సమావేశం నిర్వహించారు .సర్పంచ్ చీడి వెంకటరమణ పంచాయతీ కార్యదర్శి టి జ్యోతి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు ఎరువులు వినియోగంపై ప్రతి పంచాయతీ సచివాలయంకు ఒక్కొక్క ప్రత్యేక అధికారులను నియమించి నట్లు తెలిపారు.

## సామాజిక సేవే లక్ష్యంగా “హీలింగ్ హార్ట్స్ సేవా సొసైటీ “

**నరసన్నపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** సామాజిక సేవా దృక్పథంతో విద్యార్థులను ప్రోత్సహించడం, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, విద్యా సంబంధిత వస్తువుల అందజేయడం, వృద్ధులకు ఆహారం ఆరోగ్యం పై అవగాహన కల్పించడం, పర్యావరణ పరిరక్షణ కోసం వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ప్రధాన ధ్యేయంగా సేవా కార్యక్రమాలను సేవ ద్వారా అందించేందుకు నరసన్నపేట నియోజకవర్గంలో “హీలింగ్ హార్ట్స్ సేవా సొసైటీ “ అని పేరుతో ఒక సేవా సంస్థను కె. దిలీప్, కె. శాంతారావు, నాగేశ్వరరావు అనే ముగ్గురు మిత్రుల బృందం ఉమ్మడి కార్యాచరణతో ఈ సంస్థను ప్రారంభించారు. నరసన్నపేట నియోజకవర్గ ప్రజలు, రాజకీయ నాయకులు, అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి 70 మంది రోగులు హాజరు



**పలాస, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ మరియు విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, పలాస శ్రీ సత్యసాయి సేవా సమితి వారి సహకారంతో పలాస సత్య సాయి మందిరం లో బుధవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి 70 మంది కంటి రోగులు హాజరు అయ్యారు. శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్య బృందం, ఆప్టమ్ వివేకవర్మ మరియు నేత్ర వైద్య అధికారి రోణంకి వెంకటరమణ కంటి పరీక్షలు నిర్వహించారు. 70 మందికి కంటి పరీక్షలు జరుపగా 21 మంది కంటి శుక్లంల ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యాధికారి డాక్టర్ రోణంకి.వెంకటరమణ మాట్లాడుతూ నేత్ర వైద్యానికి సంబంధించి అత్యాధునిక శాస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ లో ఉచితంగా జరుగుతున్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి కన్వినర్ ఇప్పిలి తిరుమల రావు,కార్యవర్గం సభ్యులు డోకి జగదీశ్, బోయిన కామేశ్వరరావు,పొట్నూరు శ్రీనివాసరావు,పొట్నూరు కొండల రావు,కోఆర్డినేటర్ సాయికుమార్ పాల్గొన్నారు.

## ప్రేమ, జ్ఞానం, ప్రశాంతత మనిషికి అవసరం

### దత్త పీఠాధిపతి విజయానంద తీర్థ స్వామి

**మెలియాపుట్టి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** సనాతన సంప్రదాయాలను మరువరాదని మైసూరు దత్త పీఠాధిపతి విజయానంద తీర్థ స్వామి అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని పెద్ద పద్మాపురం గ్రామంలో దత్త భక్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతీ ఒక్కరూ పాటించాలని, ఆధ్యాత్మిక చింతన లతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండాలన్నారు. తన సంపాదనలో సత్కర్మలను పాటిస్తూ, దానధర్మాలు, చేసుకొని దైవ కృపకు పాత్రులు కావాలన్నారు. శబ్దం, గందరగోళం మార్పులు, ఆలోచనలతో నిండిన ఈ ప్రపంచంలో శాంతిని నెలకొల్పాలని అన్నారు. ప్రేమ, జ్ఞానం, ప్రశాంతత ప్రతీ మనిషికి అవసరమని తెలిపారు.



## పాఠశాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి




**పాతపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం, మెలియాపుట్టి మండలంలోని మర్రిపాడు – కె పంచాయతీలోని మురుకుంటిభద్ర గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండల నాయకులతో కలిసి సందర్శించారు. తాజాగా కురిసిన వర్షాలకు పాఠశాల తరగతి గదుల పైకప్పు పెచ్చులు ఊడిపడి, గదుల్లో నీరు నిలిచిపోయింది. దీంతో చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజలు ఆమెకు వివరించారు. ఈ పరిస్థితిని చూసి చలించిపోయిన రెడ్డి శాంతి, ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. రెడ్డి శాంతి మాట్లాడుతూ, జగనన్న పాలనలో ఇలాంటి పాఠశాలలను ‘నాడు–నేడు’ కార్యక్రమం కింద వెంటనే బాగు చేసేవారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం విద్య, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నిరంకుశ పాలన సాగిస్తోందని ఆమె విమర్శించారు. ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# క్రీడల్లో ప్రతిభ కనపరిచిన చింతపల్లి ఏకలవ్య పాఠశాల విద్యార్థులు

### వంద మీటర్ల పరుగు పందెంలో బంగారు (గోల్డ్), సిల్వర్ బహుమతులు పొందిన విద్యార్థులు



**చింతపల్లి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** గుంటూరులో జరిగిన స్పోర్ట్స్ మీట్ లో చింతపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు గుంటూరు నాగార్జున యూనివర్సిటీ లో 4 వ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ 2025- ,2026 ఇటీవల నిర్వహించా రు.ఈ స్పోర్ట్స్ మీట్ లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థు లతో పాటు అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (ఈఎంఆర్) విద్యార్థు లు కూడా ఈ క్రీడల్లో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు వివిధ బహుమతులు గెలుపొందా రు. దీనికి సంబంధించిన వివరాలు పాఠశాల యాజ మాన్యం తెలియజేశారు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో ఇటీవల జరిగిన క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు , సిల్వర్ పథకాలతో పాటు ద్వితీయ బహుమ తులు గెలుపొందారన్నారు. ఇందులో భాగంగా 100 మీటర్ల పరుగు పందెం లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువు తున్న మహేష్, గోల్డ్ మెడల్ సాధించగా, పదవ తరగతి చదువు తున్న విద్యార్థి బోయ మహేంద్ర 100 మీటర్ల పరుగు లో సిల్వర్ మెడల్ సాధించా రు. అదే విధంగా జావెలిన్ త్రో లో బి.మహేంద్ర సిల్వర్, జానీ బాబు బ్రౌన్ మెడల్ లు గెలుపొందారు. 400 మీటర్ రిలే రన్నింగ్ లో రవిబాబు. మహేంద్ర. ప్రవీణ్ స్టీఫెన్ లు ద్వితీయ బహుమతి గెలు పొందారు. కబడ్డీలో ఎస్ చరణ్.కే దుర్గా ప్రసాదు నేషనల్ కి ఎంపిక అవ్వడం జరిగిందన్నారు. వాలీబాల్ లో చిన్నారావు,. జానీ బాబు. ఫుట్ బాల్ కార్తీక్. పి పవన్ కుమార్, కో కో., లో నేషనల్ సెలెక్ట్ అవ్వడం జరిగింద న్నారు. ఎంపికైన విద్యార్థులు వచ్చే నెలలో ఒరిస్సా లో జరిగే ఏకలవ్య నేషనల్ మీట్ లో పాల్గొంటారని ఏకలవ్య మోడల్ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు మనోజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకో వాలని సూచించారు. విద్యా ర్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు స్పోర్ట్స్ మీట్స్ ( క్రీడలు)దోహద పడతాయన్నారు. విద్యార్థులు ఆటల ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించడంతో పాటు ఆరోగ్యంగా ఉంటా రన్నారు. క్రీడలు విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు గెలుపొందిన విద్యార్థు లకు ధ్రువీకరణ పత్రాల ఆధారంగా భవిష్యత్తు లో వివిధ ఉద్యోగాలలో, క్రీడా విభాగాలలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ క్రమంలో చింతపల్లి ఈ ఎం ఆర్., పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నేషనల్ కు సెలెక్ట్ కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి విభాగం లో బహుమతులు గెలుపొందిన విద్యార్థులు అందరూ వచ్చే నెలలో జరగబోయే నేషనల్ మీట్లో పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా పి. ఈ.టి. అరుణ్ కుమార్ సింగ్ శిక్షణ లో ఇంతమంది విద్యార్థులు నేషనల్ కు సెలెక్ట్ కావడం ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న అన్ని ఏకలవ్య పాఠశాలలకు చింతపల్లి ఈ ఎం ఆర్ పాఠశాల ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు చింతపల్లి ఏకలవ్య ఉపాధ్యాయులు, సిబ్బంది, అభినందనలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో పి ఈ టి అరుణ్ కుమార్ సింగ్, హిందీ ఉపాధ్యాయుడు బద్రి ప్రసాద్, తెలుగు ఉపాధ్యాయుడు యం. లోవరాజు తదితరులతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన బొడ్డేడ



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులువై. యస్. జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు అరుకు పార్లమెంట్ పరిశీలకులు .బొడ్డేడ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి నియోజవర్గ సమస్యలను వివరించారు.

## శస్త్ర చికిత్స విజయవంతం

**- తల్లి బిడ్డ క్షేమం**

**- ఏరియా ఆసుపత్రిలో అన్ని శస్త్ర చికిత్సలు నిర్వహించబడతాయి**

**- ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నేలవేణి**



**చింతపల్లి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** స్థానిక ఏరియా ఆసుపత్రి లో నిర్వహించిన శస్త్ర చికిత్స విజయవంతమైందని ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నీలవేణి అన్నారు. బుధవారం మండలంలోని చౌడుపల్లి పంచాయి తీ బయలుకించంగి గ్రామానికి చెందిన కుడుముల ఝాన్సీ రాణి ప్రసవ వేదనతో (రెండవ ప్రసవం) ఆసుపత్రికి రాగా ఆమెకు సాధారణ ప్రసవం కష్టం కావడంతో స్థానిక సూపరిండెండెంట్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారిని డాక్టర్ నీలవేణి ఆధ్వర్యంలో సుమారు ఏడాదిన్నర దాటిన తర్వాత చింతపల్లి ఏరియా ఆసుపత్రి లో స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీలత, మత్తు వైద్యాధికారిణి డాక్టర్ సాహిత్య, లతో కలసి డాక్టర్ వాసవి లు తమ సిబ్బంది తో కలసి శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో తల్లి బిడ్డ సురక్షితంగా ఉన్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ , జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారిణి డాక్టర్ నీలవేణి మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన శస్త్ర చికిత్స విజయవంతం అయిందన్నారు. ఇకపై ఇటువంటి శస్త్ర చికిత్సలతో పాటు చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన శస్త్ర చికిత్సలు, ఎముకలకు సంబంధించిన శస్త్ర చికిత్స లు కూడా చేపడతామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

**అచ్యుతాపురం, సెప్టెంబర్ 10 మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 12వ తేదీ ఉదయం 10.30 గంటలకు అచ్యుతాపురం మండల ప్రజా పరిషత్ సమావేశ కార్యాలయంలో జరగనుంది. మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల కోన సంధ్య బుజ్జి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించబడనుందని అధికారికంగా ప్రకటించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమావేశానికి సంబంధిత సభ్యులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.

## మా ఊరు గ్రామంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

**తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన కర్రి వెంకట సోమ నాయుడు**



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలో ఎం జగన్నాధపురం గ్రామంలో అక్రమంగా కొండ నుండి గ్రావెల్ తరలిస్తూ చెట్లును నరికేస్తున్నారు అంటూ అదే గ్రామానికి చెందిన అచ్చుతాపురం మండల బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్రి వెంకట సోమనాయుడు బుధవారం మెలుపాక జగన్నాధపురంలో కొంతకాలంగా జరుగుతున్న అక్రమ గ్రావెల్ దందాను అరికట్టాలని కోరుకుంటూ స్థానిక తాసిల్దార్ వినతిపత్రం అందజేశారు. నేను మండల బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నాను మా గ్రామంలో గత కొంతకాలంగా అనాధికారంగా అక్రమ గ్రామాలు జరుగుతుందని కొండపై ఉన్న చెట్లను తొలగించి కొన్నని చీల్చి అక్రమంగా పరిశ్రమలకు జనసేన టిడిపి నాయకులు అక్రమంగా అమ్ముకుంటున్నారు ప్రభుత్వ ఆస్తులను కుల్లగొడుతూ పర్యావరణానికి హాని కలిగిస్తూ గ్రామాన్ని కాపాడవలసిన నాయకులే దోచుపెడుతున్నారు కావున స్థానిక తాసిల్దార్ వారు మా మా యందు దయుంచి మా గ్రామంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ అరికట్టి వారిపై చర్యలు తీసుకుంటారని కోరుకుంటున్నాము.

## బెర్రీ బోరర్ వైరస్ పట్ల కాఫీ రైతులు ఆందోళన చెందవద్దు




**చింతపల్లి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** కాఫీ పంటకు సోకు తున్న బెర్రీ బోరర్ వైరస్ వ్యాప్తి పట్ల కాఫీ రైతులు ఆందోళన చెందవద్దని కాఫీ ఫీల్డ్ కన్స ల్టెంట్ బాలక్రిష్ణ అన్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ అయిన అంజలి శనివారం గ్రామ పంచాయతీ కేంద్రంలో ఆ పంచాయతీ సర్పంచ్ పెట్ల రాజుబాబు ఆధ్వర్యంలో కాఫీ బెర్రీ బోరర్ వైరస్ నిర్మూలన పై గ్రామ సభ నిర్వహించారు. వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, ఉప సర్పంచ్ కే.ఉత్తరకుమారి పంచాయతీ కార్యదర్శి శివ ఈ కార్యక్రమానికి హాజర య్యారు .ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కాఫీ పంటకు బెర్రీ బోరర్ వైరస్ సోకి తోటలను నాశనం చేస్తుందన్న విషయం యదార్థం అన్నారు. కానీ అరకు ప్రాంతంలో వ్యాపించి నంత ఉధృతంగా ఈ ప్రాంతం లో లేదన్నారు. అరకు ప్రాంతం లో బయటపడిన ఈ వైరస్ చింతపల్లి మండల కేంద్రంలో ఉద్యాన పరిశో ధనా స్థానం వద్ద కూడా వెలుగు చూడడం తో మండలంలోని అన్ని ప్రాంతాలలో కాఫీ రైతులకు ఆ వైరస్ పట్ల అవగాహన కల్పిం చేందుకు గ్రామ సభలు నిర్వ హిస్తున్నామన్నా రు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో వైరస్ ఆన వాళ్ళు లేవనీ, భవిష్యత్ లో అటువంటి ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే సమీప సచివాలయాలకు ఫిర్యాదు చేయాలని, తద్వారా మిగిలిన అన్ని శాఖలు అప్రమత్తమై సమన్వయంతో ఆ వైరస్ అంతానికి కృషి చేస్తామని ఆయన పిలుపు నిచ్చారు. సర్పంచ్ రాజబాబు, వైస్ ఎంపీపీ వెంగళరావు లు మాట్లా డుతూ ఈ విషయంలో అన్ని శాఖల అధికారులు సమిష్టి గా పని చేయ డం, రైతులకు అవగాహన కల్పిస్తు, అప్రమత్తం చేయడం అభినంద నీయం అన్నారు.

## పెద్ద కేదారిలో రేషన్ ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం,కొత్తూరు పంచాయతీ పరిధిలో గల పెద్ద కేదారి లో రేషన్ ఉపకేంద్రా న్ని ఏర్పాటు చేసి గిరిజనులకు రేషన్ సరుకులు అందించాలని గిరిజనులు కోరారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా డీఎల్ఓ అధ్యక్షులు సవర కుమార్ మాట్లాడుతూ పెద్ద కేదారి, గేటు పేట, డబ్బా గుడ్డి , ఈ మూడు గిరిజన గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతినెల రేషన్ కొరకు సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామచంద్రపురం గ్రామానికి వెళ్లి రేషన్ తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద కేదారిలో రేషన్ ఉపకేంద్రం ఏర్పాటు చేయాలని సీతంపేట ఐటీడీఏ పీవో కి, పాతపట్నం ఎమ్మెల్యే కి, జిసిసి మేనేజర్ కు గిరిజనులు వినతిపత్రం అందజేశారు . అయితే గేటు పేట గ్రామానికి రేషన్ ఉప కేంద్రం మంజూర అయిందని అధికారులు తెలియజేశారు. అందరికీ అందుబాటులో ఉన్న పెద్ద కేదారి. గ్రామంలో ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ తాసిల్దార్ బి. పాపారావుకు గిరిజనులు బుధవారం వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు బైరిసింగి ధరణి, సవర కామేష్ ,సవర చక్రపాణి, సవర రమేష్ , గిరిజనులు పాల్గొన్నారు .

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు...



**నరసన్నపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్ పోటీలను నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకుని ముందుకు సాగాలని, క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, ప్రభుత్వాలు క్రీడాకారులను ప్రోత్సహించాలని, ఉపకార వేతనాలు అందించడంతోపాటు, ఉద్యోగ అవకాశాలు కల్పన కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు. ఈ పోటీలలో మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులు సుమారు 400 మంది పాల్గొన్నారు. వాలీబాల్, కోకో,కబడ్డీ,టెన్నిస్, యోగ పోటీలను నిర్వహించారు ప్రతిభ చూపిన అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాలురు బాలికలను డివిజన్ స్థాయిలో పాల్గొనేందుకు ఈ ఎంపిక నిర్వహించారు. ఒక్కొక్క గేమ్ నుండి విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, వార్డు సభ్యులు బంకుపల్లి లోకనాథ్ శర్మ, టిడిపి నాయకులు కింజరాపు రామారావు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రూప, వ్యాయామ ఉపాధ్యాయులు ఎంవి రమణయ్య, ఎస్వీ రమణయ్య, ఎం. నీలం ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపు పాడేరులో ఆరోగ్య పరీక్ష శిబిరం ప్రారంభం

**పాడేరు, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో రేపు అనగా సెప్టెంబర్ 12వ తేదీ శుక్రవారం ఆరోగ్య పరీక్ష శిబిరం ప్రారంభం కానుంది. ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 12వ తేదీ ఉదయం 09.30 గం.ల నుంచి మధ్యాహ్నం 3.30 గం.ల వరకు ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహించనున్నామని, కావున ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

# మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపిక

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపిక క్రడల పోటీలు బుధవారం జరిగాయి. ఈ పోటీలలో పాల్గొనేందుకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల్లోని 15 యుపి, ఉన్నత పాఠశాలల నుంచి 300 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహం చూపించారు. అండర్ 14, అండర్ 17 రెండు కేటగిరీల్లో జరిగిన ఈ పోటీల్లో బాలురు, బాలికలకు రెండు వేర్వేరు విభాగాల్లో నిర్వహించారు. ఈ పోటీలను మండల విద్యాశాఖాధికారి-2 డబ్బీరు గోవిందరావు ప్రారంభించారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని, క్రీడలతోనే శారీరక మానసిక ఆరోగ్యం సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ నిర్వహించగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, ఎం జె



పి ఉన్నత పాఠశాల, కురుడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపికైన వారు టెక్కలి డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఎం ఎస్ ఓ వాసుదేవరావు, మండలంలోని పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఈ క్రడల పోటీల్లో పాల్గొన్నారు.

# కాఫీ రైతులకు ఎకరానికి రూ. లక్ష వంతున నష్టపరిహారం చెల్లించాలి

### ఆదివాసీ నాయకుడు బాలదేవ్ డిమాండ్

**అరకులోయ, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** బెర్రీ బోరర్ వ్యాధి వ్యాప్తితో కాఫీ పంటను తీవ్రంగా నష్టపోయిన గిరిజన బాధిత రైతులకు ఎకరానికి లక్ష రూపాయల వంతున నష్టపరిహారం చెల్లించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ డిమాండ్ చేశారు. కాఫీ తోటల్లోని బెర్రీ బోరర్ తెగులుపై ఆందోళన చెందుతున్న గిరిజన కాఫీ రైతులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. మండలంలోని చినలబుడు పంచాయతీ,పకనకుడి గ్రామంలో కాఫీ బాధిత గిరిజన రైతులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ బెర్రీ బోరర్ కీటక తెగులు వ్యాప్తి చెందిన కిలో కాఫీ గింజలకు నష్టపరిహారం కింద 200 రూపాయల చొప్పున చెల్లించాలన్నారు.బాధిత గిరిజన కాఫీ రైతులకు నష్టపరిహారం పెంచేందుకు విపత్తుల నిర్వహణ నుంచి అదనపు నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా గిరాకీ ఉన్న అరకు కాఫీకి బెర్రీ బోరర్ కీటకం అపార నష్టం కలిగించిందని,ఈ మేరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రణ చర్యలు చేపట్టి నష్టపోయిన కాఫీ రైతులకు గిట్టుబాటు అయ్యేలా పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఈ తెగులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు.కాఫీ పంటకు సోకే బెర్రీ బోరర్ తెగులు నివారించడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది సేవలను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.ఈతెగులు



ఆశించిన కాఫీ తోటల్లో గింజలను పూర్తిస్థాయిలో సేకరించేందుకు,కాఫీ బెర్రీ బోరర్ పై గిరిజన రైతులకు అవగాహన కల్పించేందుకు అవసరమైన నిధులను ప్రత్యేకంగా కేటాయించాలని ఆయన కోరారు.పాడేరు ఐటీడీఏ పరిధిలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో గిరిజన రైతులు కాఫీ పండిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయని, అయితే ఈ మాయదారి వ్యాధి కాఫీకి సోకడంతో ఆర్థికంగా ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న గిరిజన రైతాంగం వేలకోట్ల రూపాయల్లో నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అరకు ఆర్గానిక్ కాఫీ కొనుగోలుకు పోటీ పడుతున్న పలు ప్రైవేటు సంస్థలు నష్టపోయిన కాఫీ గిరిజన రైతులను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం బాధాకరమని ఆయన వాపోయారు.ఏది ఏమైనప్పటికీ కాఫీ పంటకు బెర్రీ బోరర్ తెగులు వ్యాప్తి చెందడానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు,బాధిత గిరిజన కాఫీ రైతులు కిల్లో.మొద్దు, ముసిరి.మల్లన్న,రాజు,ఒనాది,ప్రదీప్,దొన్ను,డోంబు,అర్జున్, సింహాద్రి,కృష్ణ, గురుమూర్తి, చంద్రయ్య,భగత్ రామ్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సన్మానం

**దుంబ్రిగుడ, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న జాకర వలస గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి ధర్మ మాస్టారు, సాగర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జాకెరు రాజ్ కుమార్ లకు యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు యస్ బాలకృష్ణ అధ్యక్షతన బుధవారం ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కన్నయ్య మాట్లాడుతూ మండలంలో నుంచి ఇద్దరు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు రావడం గర్వకారణమన్నారు.జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కే రఘునాథ్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియా జేస్తూ వారు ఉపాధ్యాయ వర్గానికి ఆదర్శమని చెప్పారు.సన్మాన గ్రహీత ధర్మ మాస్టారు మాట్లాడుతూ తెలుగు భాష తెలియని పిల్లలకు




సులువైన పద్ధతుల్లో కృత్యలతో నేర్పించడం ,వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం యూట్యూబ్ లో వీడియోలు ప్రదర్శన కావడం వల్ల నాకు ఈ అవార్డు దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె రాజారావు, సీనియర్ యుటిఎఫ్ నాయకులు టి సుబ్బారావు , కార్యవర్గ సభ్యులు ఎం సత్యనారాయణ ఎం మోహన్ మేఘనాథ్ ,కే గెన్ను, జి దుక్కు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి :ఎస్సై కె పి నాయుడు

**దుంబ్రిగుడ, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలోని పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతంలో వచ్చే పర్యటక సీజన్ లో వాహనాల పార్కింగ్ ఏర్పడకుండా నియంత్రణకు ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై కేపీ నాయుడు జలపాతం సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలకు తీసుకోవలసిన చర్యలపై పలు సలహా సూచనలు చేశారు. పార్కింగ్ కు అంతరాయం ఏర్పడకుండా ఎక్కడెక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలి, ఏ విధంగా పార్కింగ్ ఏర్పాటుచేసి, పర్యాటకుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సలహా సూచనలు చేయడం జరిగిందని చెప్పారు. పర్యాటకులకు ఇబ్బంది కలిగే విధంగా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పదని ఆయన



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చాపరాయి సిబ్బంది పాల్గొన్నారు.

### ఏయూ వేదికగా సౌత్ ఇండియా యూనివర్శిటి

# పురుషులు క్రికెట్ పోటీలు

**డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ వెల్లడి**



**విశాఖపట్నం,సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** ఏయూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ 2025 -26 సంవ త్సరాంతర సమా వేశంలో ఏయూ వ్యాయామ విద్యావిభాగంలో ఆచార్య ఎన్. విజయమోహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏ దాది జరిగే ఇంటర్ కాలిజియట్ క్రీడలు నిర్వహణ గురించి వివరించారు. సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ మెన్ టోర్నమెంట్ ఏ యూ వేదిక నిరవ హించనున్నామని తెలిపారు. ఈనెల 19న ఆర్చరీ పురుషుల మహిళల విభాగంలో యూనివర్సిటీ జట్టు ఎంపిక ఉంటుందని,25 యోగా పురు షులు, మహిళల జట్టు ఎంపిక ఉంటుందన్నారు. ఈ ఏడాది ఇంటర్ కాలిజెట్ క్రీడలు మహిళలు, పురుషులు వి భాగంలో జరుగుతాయని తెలిపారు. కబడ్డీ, హాకీ, ఫుట్బాల్, క్రికెట్, హ్యాండబాల్, ఖో ఖో, బాస్కెట్బాల్, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, తదితర క్రిడలు మహిళలు, పురుషులు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐదు జిల్లాలకు చెందిన అనుబంధాకళాశాల క్రీడాకారులు పాలుగుంటారని తెలిపారు. ఇంటర్ కాలేజీ యట్ లో ఎంపికైన క్రీడాకారులు సౌత్ ఇండియా యూనివర్సిటీ పోటీల్లో పాలుగునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి మాట్లాడుతూ శతా బిద్ది ఉత్సావాల్లో భాగంగా వివిధ క్రీడా పోటీలు నిరవ హి చెండుకు ప్రతిపాద న లు ఏ యూ అది కారులకు పంపా మన్నారు. ఈ కార్యక్రమం లో ఎం.ఆర్ కళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాసుదేవరాజు, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ఎల్ బి కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మణరెడ్డి, డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొనగా ఈ ఏడాది పిహెచ్డి అవార్డు పొందిన డాక్టర్ ఎవిఎన్ కళాశాల పిడి డాక్టర్ గోపికృష్ణ. అనిట్స్ కళాశాల పి.డి వేణుగోపాల్ ను స త్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మన్యం విశాఖపట్నం, విజయనగరం జిల్లాల ఎఫిలియేషన్ కళాశాల పి.డి లు, లెక్చరర్స్ ఇన్ ఫిజి కల్ ఎడ్యుకేషన్ పాల్గొన్నారు.

# గీతం ఫార్మశీ కళాశాలకు జాతీయ గుర్తింపు



**విశాఖపట్నం,సెప్టెంబర్ 10 మేజర్న్యూస్ :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ బోధన, పరిశోధనలలో పాటిస్తున్న అత్యున్నత ప్రమాణాలకు గుర్తింపుగా ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్) 2025 సంవత్సరం ర్యాంకింగ్ల పట్టికలో 33వ స్థానం సంపాదించిందని గీతం ఇంటర్నల్ క్వాలిటి ఎస్యూరెన్స్ సెల్ మరియు అక్రిడిటేషన్, ర్యాంకింగ్ విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ ఆర్.రాజా ప్రభు తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో బుధవారం తేది:10%-09-%2025న జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అధ్యాపకులను అభినందించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నాణ్యత ప్రమాణాలకు ఇస్తున్న ప్రాధాన్యతకు గుర్తింపుగా ఈ ఏడాది ఇప్పటికే నాక్ ఎ%++% గ్రేడ్తో పాటు క్యూ.ఎస్ ఆసియా విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్ను, ఎన్బిఎ ర్యాంకింగ్ను సాధించిందని ఆయన తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఏటా తన ర్యాంక్లను మెరుగు పరచుకుంటూ ఎదుగుతోందని భవిష్యత్తులో దేశంలో అగ్ర స్థానంలో నిలవగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఏడాది 48వ స్థానంలో ఉన్న ఫార్మశీ కళాశాల ఈ ఏడాది 33వ స్థానం సాధించడం వెనక అధ్యాపకుల, పరిశోధక విద్యార్ధులు సమిష్టి కృషి కారణం అన్నారు. దేశంలో దాదాపు 4 వేలకు పైగా ఫార్మశీ కళాశాలలు ఉండగా గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ 33 వ స్థానం సాధించడం విశేషమన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ అధ్యాపకులు పలు పరిశోధనా ప్రాజెక్టులతో పాటు తమ పరిశోధన ఫలితాలకు పేటెంట్ హక్కులను పొందడం, స్కూపస్ అంతర్జాతీయ జర్నల్స్లో పరిశోధన ఫలితాలను ప్రచరించడం జాతీయ స్థాయి ర్యాంకింగ్ను మెరుగు పరుచుకోవడానికి కారణమన్నారు. అంతర్జాతీయ సంస్థలతో, పరిశ్రమలతో మెరుగైన సంబంధాలను నెలకొల్పడం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ స్థానంలో నిలవగలమన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రణాళికలను ఆయన వివరించారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ ప్రొఫెసర్లు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట

**గాజువాక, సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో తిరుమల నగర్ ప్రాంతానికి చెందిన లొల్ల రామా రావు,లొల్ల లలిత లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు కష్టం ఎదురైనప్పుడు వారి కుటుంబానికి పెద్ద కొడుకు గా ఆదుకుంటానని మాట ఇచ్చారని ఆ మాట నిలబెట్టుకుంటూ ఆసుపత్రి ఖర్చు కోసం తన వంతు సహాయం అందజేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయ రామరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు, సెక్రెటరీ బోట్టా ప్రకాష్, మాజీ



హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు, జనసేన నాయకులు కర్రి నరసింగరావు, పోతల కృష్ణ, కడుపుట్ల శ్రీను, జాన్ రమేష్, కళ్యాణ్ చక్రవర్తి, ఆదినారాయణ, రంజిత్, బోండా అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### కాలువలు పరిశుభ్రం చేయించిన

# డిప్యూటీ మేయర్



**పెదగంట్యాడ,సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** గాజువాక నియోజవర్గం 64వ వార్డు గంగవరం గ్రామంలో కాలువలు అధ్వాన పరిస్థితిలో ఉన్నా యని స్థానిక హై స్కూల్ వీధి కి చెందిన మేరుగు చంటి, పేర్ల అశోక్, గంటి పిల్లి శివాజీ, చోడి పిల్లి నాగరాజు ఫిర్యాదు చేశారు. డ్రైనేజీలు లీక్ కావడం తో పరిసరాలు అపరిశుభ్రతకు లోనై దుర్గంధపూరితంగా మారాయని వారు 64 వార్డు ప్రెసిడెంట్, విశాఖ జిల్లా మాజీ పార్లమెంటు అధికార ప్రతినిధి చోడి పిల్లి ముసలయ్య కి తెలియజేశారు. ఆయన వెంటనే ఈ సమస్యను మహా విశాఖ నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన తక్షణమే స్పందించి జీవీ ఎంసి సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించారు. దాంతో ఆ వీధిలో మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి,64 వార్డు ప్రెసిడెంట్ ముసలయ్య లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం అజయ్, అశోక్, రాజు, ధనరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

### సద్గురు సేవాశ్రమంలోని సాయి బాబా మందిరంను

# దర్శించిన మన సిరమ్మ

**- వయోవృద్ధులకు చీరలు, పండ్లు, రొట్టెలు, లుంగీలు, టవల్స్ పంపిణీలో సిరమ్మ**



**విశాఖపట్నం,సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ :** భీమిలి నియోజకవర్గం, నిడిగట్టుగ్రామంలో విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపువెంకట్ జగన్ వారి పిలుపు మేరకు సద్గురు సేవాశ్రమం లోని సాయి బాబా మందిరంను ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు,భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తన తండ్రిపుట్టిన రోజున చేయవలసిన వేడుకలు వీలువడక ఈ రోజు ఆ వేడుకలు జరుపుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని భీమిలి మండలం, నిడిగట్టు గ్రామంలోని సాయి బాబా మందిరంను దర్శించి, అనంతరం అక్కడ వయోవృద్దులకు విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపువెంకట్ జగన్ ఏర్పాటు చేసిన చీరలు, పండ్లు, రొట్టెలు , లుంగీలు, టవల్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కొంత మంది వయో వృద్దులు సిరమ్మను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపువెంకట్ జగన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్, ఆనందపురం మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, మండల ట్రెజరీ అధ్యక్షులు పాలిన అప్పల రాజు, చీమలు మెట్ట పాలెం గ్రామ 10 వ వార్డు సభ్యులు యర్ర రాజు స్థానిక నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు , చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, వై.యస్. ఆర్.సి.పి.నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.